జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## పేపరు మిల్లు కార్మికులకు అన్యాయం జరగనివ్వను

- ఎంపీ, ఎమ్మెల్యేల బృందానికి సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- ఉన్నతస్థాయి కమిటీ వేయాలని సీఎం అడిషనల్ సెక్రటరీకి ఆదేశం

రాజమహేంద్రవరం,మహానాడు: రాజమండ్రి పేపరుమిల్లు కార్మికులకు అన్యాయం జరగనివ్వబోమని, తగిన న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. దీనిపై ఉన్నతస్థాయి కమిటీ వేయాలని సీఎం అడిషనల్ సెక్రటరీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పేపరు మిల్లు మిగతా.. 2లో

● జగన్

# చేస్తావా..చస్తావా..?

"రిజిస్ట్రేషన్ చేస్తావా ...లేదా చస్తావా.. అంతటితో ఆగలేదు బెదిరించారు... భయపెట్టారు... మాట వినకపోతే కొంతమంది అధికారులు చేత.. నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనుచరులు, అతని భార్య వైకాపా ప్రభుత్వ పెద్దలు అక్రమంగా గోవాలో బంధించి కోటి రూపాయలు వసూలు చేశారు.. వందల కోట్ల భూములు జగన్ అనుచరులుచే అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తాజాగా బాధిత రిజిస్ట్రార్ సింగ్ తనకు జరిగిన అన్యాయం తీవ్ర అవమానాలపై ప్రభుత్వ ఉద్యోగిగా అయ్యుండి తనను తీవ్రంగా హింసించిన నాటి ప్రభుత్వ పెద్దల వైఖరిపై ఏసీబీ అధికారులకు సింగ్ ఫిర్యాదు చేయడం సంచలనం రేకెత్తిస్తోంది."

- వందల కోట్ల విలువైన భూములు రిజిస్ట్రేషన్ చెయ్
- రిజిస్టర్ సింగ్ ను బెదిరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు
- కిడ్నాప్ చేసి కోటి రూపాయలు వసూలు చేసి విడుదల చేసిన వైనం
- ప్రజా ప్రభుత్వంలో వెలుగులోకి వచ్చిన జగన్ అనుచరుల అక్రమాలు
- తాజాగా ఈ సంఘటనలో ఏసీబీకి ఫిర్యాదు చేసిన బాధిత రిజిస్ట్రార్ సింగ్



అమరావతి,మహానాడు:

గత ప్రభుత్వంలో తనను బెదిరించి విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, కడియం ప్రాంతాల్లో విలువైన ఆస్తులను బెదిరించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేసిన ఇబ్రహీంపట్నం మాజీ రిజిస్ట్రార్ సింగ్.

అక్రమ రిజిస్ట్రేషన్‌కు ఒప్పుకోకపోవడంతో తనను కిడ్నాప్ చేసి గోవాలో బంధించారని ఏసీబీకి ఫిర్యాదు చేశారు.

తన కుమారుడు వద్ద నుంచి కోటి రూపాయలు వసూలు చేసి తనను విడుదల చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

700 కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను ఇబ్రహీంపట్నం రిజిస్టర్ గా ఉన్న తనను బెదిరించి నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి భార్య భారతి, జగన్ పిఎ కె నాగేశ్వర్ రెడ్డి, మిగతా.. 2లో






## ఎక్కడున్నా తెలుగువారంతా ఒకటే

- అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకూ- శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకూ ఎక్కడున్నా తెలుగువారంతా ఒకటే
- 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ గా తెలుగుజాతి నిలవాలన్నదే నా ఆకాంక్ష
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఉద్యమంలో ప్రపంచంలోని తెలుగు వారంతా భాగస్వాములు కావాలి
- తల్లిని ఎలా గౌరవిస్తామో భాషనూ అలాగే గౌరవించాలి
- తెలుగుకు విశేషరూపం ఎన్టీఆర్
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజం సాధిస్తాం
- హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు ముఖ్య అతిథిగా ఏపీ సీఎం చంద్రబాబు

హైదరాబాద్,మహానాడు: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఉద్యమంలో ప్రపంచంలోని తెలుగువారంతా భాగస్వాములు కావాలని, 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ గా తెలుగుజాతి నిలవాలన్నదే తన ఆకాంక్ష అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజం సాధిస్తామని అన్నారు.

హైదరాబాద్ హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రపంచంలో ఉండే తెలుగువారందరినీ ఒకే వేదికపై చూడటం చాలా సంతోషంగా ఉంది. తెలుగువారి గౌరవాన్ని చాటిచెప్పిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహిస్తున్న ఈ తెలుగు మహా సభలను ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభించడం మనకు గర్వకారణం. డీవీఎస్ రాజు, ఇందిరాదత్ సహా ప్రముఖులు ఈ సభలకు ఎనలేని సేవలు అందించారు.

అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకూ శ్రీకాకుళం నుంచి పాలమూరు మిగతా.. 2లో



## పోర్టులు, ఎయిర్‌పోర్టులతో అభివృద్ధికి బాటలు

- 7 కొత్త ఎయిర్ పోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ, భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పైనా రివ్యూ

అమరావతి,మహానాడు: రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు రానున్నాయి. వీటిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది.

కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా.... పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్‌గా ఉంది. వీటికి తోడు భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోంది. అయితే పెరుగు తున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా.. 2లో

## చంద్రబాబు కర్మ యోగి

- చంద్రబాబుకి సమయం ఇవ్వండి
- నా అమరావతి రాజధాని అని ఇప్పుడు గర్వంగా చెప్తున్నా
- శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి

అమరావతి,మహానాడు:

కృష్ణానది ఒడ్డున జరిగిన సభను మర్చిపోలేను. చంద్రబాబు.. ఒక కర్మ యోగి. చంద్రబాబు మిగతా.. 2లో




## తెలుగు గర్వం.. ఇదిగో!

తెలుగు గర్వం సింహంలా అడుగిడుతుంటే, ప్రపంచ తెలుగు సమాఖ్య లేచి నిలబడింది.



తొలిసారి సిఎం అయినప్పుడు.. రెండో తెలుగు ప్రపంచ మహాసభ అక్కడే హైదరాబాదులో జరిగింది. అక్కడికి వచ్చిన పారిశ్రామికవేత్తలను ఉద్దేశిస్తూ.. రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళతాను అండగా నిలబడాలని చంద్రబాబు గారు కోరారు.

నేడు అదే వేదిక మీద నాటి యువకుల నుండి ఎదిగిన పారిశ్రామిక వేత్త మాట్లాడుతూ.. సార్ ఈ స్టేజ్ మీద 30-40 బిలియన్ వెల్త్ క్రియేట్ చేసిన వారు వున్నారు సార్, అంతా మీ బ్లెస్సింగ్స్, సపోర్టు వలన సార్ అంటుంటే ఆ సభ కరతాళధ్వనులతో మారుమ్రోగింది.

ఇవ్వాళ నాలుగోసారి సిఎంగా చంద్రబాబు హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలో మాట్లాడుతూ.. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి ఉద్యమంలో మీరంతా పాల్గొనాలి, ఎలాంటి ఆలోచనలున్నా మా ప్రభుత్వంతో పంచుకోవాలని కోరుతున్నా అన్నారు. పాతిక సంవత్సరాల క్రితం నేను పిలుపునిస్తే.. మీరు ఈ రోజు ఈ హైదరాబాదులో ఎలా నిజమయ్యిందో చూస్తున్నారు. అది నిజమని నమ్మితే.. మీరు ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టండి అని పిలుపునిచ్చారు. ఈ సభ చంద్రబాబు నాయుడు సిఎంగా... ఎమ్మార్ ఎంజీఎఫ్ అనే సంస్థతో కట్టించిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరగడం గమనార్హం.

## బిజెపి జోలికి వస్తే వదిలిపెట్టం

- ఒకప్పుడు నడిచినట్టు ఇప్పుడు నడుస్తుంది అనుకుంటే కుదరదు
- జేసీ ప్రభాకర్ రెడ్డికి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

విజయవాడ,మహానాడు: టీడీపీ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డికి బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి నేరుగా



వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ.. నోరు ఉంది కదా ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే మంచిది కాదు. ఒకప్పుడు నడిచినట్టు ఇప్పుడు నడుస్తుంది అనుకుంటే కుదరదు. ఇప్పుడు ఉంది కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. ఎలా బడితే అలా మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకుంటారు. మిగతా.. 10లో



## పేదలకు మేలు చేసేలా 22ఏ భూములపై నిషేధం ఎత్తివేత

- ఈనెల 20వ తేదీ నుండి రీ సర్వే తిరిగి ప్రారంభం
- ఈసారి పకడ్బందీగా రీ సర్వే
- దొంగ పాసు పుస్తకాల స్కాంలో నిందితులైన ఎమ్మార్వోలపై చర్యలు
- సంక్రాంతి తర్వాత కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ
- ప్రాంతీయ రెవెన్యూ సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్

మంగళగిరి,మహానాడు:

పేదలకు మేలు చేసేలా 22 ఏ భూములపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఏ జిల్లాలో ఎన్నెన్ని భూములు 22 ఏ కింద ఉన్నాయని, అవి ఏ కేటగిరీల కింద ఉన్నాయో మూడు రోజుల్లో నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గత ప్రభుత్వంలో భూ యజమానులను ఇబ్బంది పెట్టి వారి భూములు మిగతా.. 10లో



03

బుడమేరు వరదలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు



03


రాజధాని అవసరాలపై దృష్టి పెడదాం



03

రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## అల్లు అర్జున్‌కు రెగ్యులర్ బెయిల్



హైదరాబాద్, మహానాడు: హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు భారీ ఊరట. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రూ. 50 వేల రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. రిమాండ్ ముగిసిన నేపథ్యంలో ఇటీవల జరిగిన కోర్టు విచారణకు అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజరయ్యారు.

## నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం

- 1.43 కోట్ల కుటుంబాలకు లబ్ధి
- ఏప్రిల్ 01 నుంచి బీమా విధానంలో ఆరోగ్య సేవలు
- ప్రతి కుటుంబానికి రూ.2500 వరకు ప్రీమియంను ప్రభుత్వం చెల్లిస్తుంది
- ఆరోగ్యశ్రీ ఉంది, ఎన్టీఆర్ వైద్య సేవ పేరుతో మరింత మెరుగైన వైద్యం
- ఆసుపత్రులకు బిల్లులు, పేదలకు వైద్య సేవలు ఆగవు
- గత ప్రభుత్వ హయాంలో ఆసుపత్రుల్లో చాలా అక్రమాలు
- మీడియా సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




అమరావతి,మహానాడు:ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ ఎక్కడికీ పోలేదని, ఎన్టీఆర్ వైద్య సేవ పేరుతో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా రూపాంతరం చెందినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఏప్రిల్ 01 మిగతా.. 10లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, జనవరి 2025



## చంద్రబాబు కర్మ యోగి

(మొదటిపేజీ తరువాయి..)

సంకల్పించిన పనులు నిర్విఘ్నంగా జరుగుతాయి. చంద్రబాబు ఆధ్వర్యంలో మన రాష్ట్రం స్వర్ణాంధ్ర కావడం తథ్యం. చంద్ర బాబుకు దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుతున్నా. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. చంద్రబాబు ఒక్కో కార్య క్రమం చేసుకుంటూ వెళ్తున్నారు. అభివృద్ధి చేయటానికి, చంద్రబాబుకి సమయం ఇవ్వండి. చెడు చేయాలి అంటే వెంటనే చేయొచ్చు, మంచి చేయటానికి సమయం పడుతుందని ప్రజలు అర్థం చేసుకోవాలి. నిన్నటి వరకు మీ రాజ్యం ఏది అంటే, ఏమి చెప్పాలో తెలిసేది కాదు. ఇప్పుడు మళ్ళీ మన రాష్ట్రానికి రాజధాని వచ్చింది. నా అమరావతి రాజధాని అని ఇప్పుడు గర్వంగా చెప్తున్నా.






విజయవాడ పటమటలోని దత్తపీఠాన్ని సందర్శించి పూజలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. గణపతి సచ్చిదానంద స్వామి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీస్సులు అందించారు.

## చేస్తావా..చస్తావా..?

(మొదటిపేజీ తరువాయి..)

చీమకుర్తి శ్రీకాంత్ అతని భార్య జబర్దస్త్ నటి వనం దివ్య పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనిఫిర్యాదులో పేర్కొన్నారు.

అసలు ఆ సమయంలో ఇంకా ఎన్ని అక్రమాలకు పాల్పడ్డారని విషయం ఇప్పుడు వెలుగులోకి వస్తుంది. నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలు ప్రభుత్వ అధికారులను బెదిరించి భయపెట్టి ఆస్తులు అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్



8084/2022

Presentation Endorsement:
Presented in the Office of the Joint Sub-Registrar, Patamata along with the Photographs & Thumb Impressions as required Under Section 32-A of Registration Act, 1908 and fee of Rs. 20000/- paid between the hours of ___ and ___ on the 15th day of JUN, 2022 15th day of JUN, 2022 15th day of JUN, 2022 by Sri Ch.Srikanth

Execution admitted by (Details of all Executants/Claimants under Sec 32A):

| SNo-cd | Thumb Impression | Photo | Aadhar Photo | Address | Signature/Ink Thumb Impression |
|---|---|---|---|---|---|
| 1-AY | | VANAM DIVYA::15/0 [0621-1-2022-8145] | | VANAM DIVYA D/O. D/O VANAM SEKHAR AADHAR-********0303 ARVIND BUILDERS,KU KATPALLY, K P H B COLONY,HYDERABAD | |
| 2-PL | | CHIMAKURTHI SRIKA [0621-1-2022-8145] | | CHIMAKURTHI SRIKANTH S/O. C/O: CHIMAKURTHI SESHU BABU AADHAR-********9910 , MANGALAGIRI MANGALAGIRI, GUNTUR | |

Identified by Witness:

| Sl No | Thumb Impression | Photo | Name & Address | Signature |
|---|---|---|---|---|
| 1 | | B DURGARAO ::15, [0621-1-2022-814 | B DURGARAO S/O B V B RAO BABPULAPADU | |
| 2 | | S A MOIN ::15/06/ [0621-1-2022-814 | S A MOIN S/O ALAM VIJAYAWADA | |

Bk - 1, CS No 8145/2022 & Doct No 8084/2022 Sheet 1 of 5 JOINT SUBREGISTRAR121 Patamata

Generated On:15/06/2022 12:13:56 PM

OFFICE OF The Seal of Joint SubRegistrar Office Patamata JOINT SUBREGISTRAR

చేయించుకోవడంతోపాటు కిడ్నాప్లు చేసిన ఘటనలు ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసిన వారిని ఏ విధంగా భయపెట్టారు బెదిరించారు అనే విషయాలు ఇప్పుడు రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లోనూ భయాందోళన కలిగించే అంశాలుగా నెలకొన్నాయి.



## తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు

**అమరావతి, మహానాడు:** ఇక నుండి ఆంగ్లంతోపాటు తెలుగు భాషలో కూడా ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని అన్ని ప్రభుత్వ విభాగాలకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మొదట ఇంగ్లీష్లో ఉత్తర్వులు ఇచ్చి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని.. రెండు రోజులకు తెలుగులోనూ జారీ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## పోర్టులు, ఎయిర్పోర్టులతో అభివృద్ధికి బాటలు

(మొదటిపేజీ తరువాయి..)

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులకు అడుగులు వేయగా... తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వాటిని పట్టాలు ఎక్కించేందుకు, భవిష్యత్ అవసరాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది.

ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎయిర్ పోర్టుల విస్తరణ, నిర్మాణంతో పాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష చేశారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగర్, తుని-అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్ పోర్ట్ కోసం ఫీజిబులిటీ రిపోర్ట్ సిద్ధం చేశారు. రెండు దశల్లో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683 ఎకరాలు, 2వ దశలో 567 ఎకరాలు కలిపి మొత్తం 1,250 ఎకరాలు ఇప్పటికే గుర్తించారు.

అయితే దీనికి సమీపంలో ఐఎఫ్, హెచ్ఎఎల్, బెంగుళూరు ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్న కారణంగా... ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ఈ కారణంగా దీనికి సంబంధిత వర్గాల నుంచి ఎన్వోసి తీసుకోవాల్సి ఉంది.

శ్రీకాకుళం ఎయిర్ పోర్టు విషయానికి వస్తే ఫీజిబులిటీ సర్వే పూర్తి అయ్యింది. రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రారంభం అయ్యింది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు.

దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించారు. 1379 ఎకరాల్లో నిర్మించాలని నాడు నిర్ణయించగా... అందులో 635 ఎకరాల భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసింది. మరో 745 ఎకరాలు సేకరణ చేయాల్సి ఉంది. ఈ ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తోంది.

వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయోగపడేలా మంచి ఎయిర్ పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్ లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉంది. పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జున సాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని పరిశీస్తున్నారు. ఇకపోతే తుని-అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు.

అయితే ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని... ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సిఎం అన్నారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సిఎం అన్నారు. అదే విధంగా... తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందని... దాన్ని కూడా పరిశీలించాలని సిఎం చంద్రబాబు సూచించారు.

అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు సిఎం వద్ద ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్గా ఎయిర్పోర్టు డిజైన్లు సిద్దం చేశారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని సిఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారులు వివరించారు.

రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని... వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సిఎం సూచించారు.

## ఎక్కడున్నా తెలుగువారంతా ఒకటే

(మొదటిపేజీ తరువాయి..)

వరకూ ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒకటే . ఏపీ, తెలంగాణలోనే కాదు...అమెరికా సహా ఏ దేశంలో చూసినా మన తెలుగువారే. బ్రెయిన్ డ్రెయిన్... బ్రెయిన గెయిన్ అవుతుందని నేను 1996లో ముఖ్యమంత్రి అయ్యినప్పుడే చెప్పాను. మన తెలుగు రాష్ట్రాల్లో ఉన్న తెలుగువారికంటే విదేశాల్లో ఉన్న తెలుగువారే భాషా, సంప్రదాయాలను కాపాడుతున్నారు.

### హైదరాబాద్ అభివృద్ధిని నేను ఆనాడే ఊహించా

1996లో నేను సీఎం అయినప్పుడు ఈ ప్రాంత మంతా రాళ్లు, రప్పలు. ఇది ప్రపంచంలోనే ఐటీ సిటీగా తయారవు తుందని నేను ఆనాడే ఊహించాను. హైదరాబాద్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర ఉంది. దేన్నయినా ముందే ఊహించగలగాలి. 96లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు నెలనెలా జీతాలు ఇవ్వలేక మూడునెలలకు ఒకసారి ఇచ్చేవాళ్లం.నేను విజన్ 2020 అన్నప్పుడు అందరూ ఎగతాళి చేశారు. తెలుగు ఏంజిల్స్ అనే స్టార్టప్ పేరుతో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మనమంతా సమిష్టిగా పనిచేస్తే ఏదైనా సాధించగలము. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది.

### ప్రపంచమంతా తెలుగువారు రాణిస్తున్నారు:

సత్య నాదెళ్ల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదివిన వ్యక్తి. నేడు మైక్రోసాఫ్ట్ అధినేతగా తయారయ్యాడంటే అదీ మన తెలుగువారి శక్తి. దేశానికి దశ, దిశ చూపిన పీవీ మన తెలుగు బిడ్డ. 1996లో నేను ముఖ్యమంత్రి అయ్యేప్పటికే పీవి. నరసింహారావు గారు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆయన సంస్కరణలను అందిపుచ్చుకుని ముందుకెళ్లాను. ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండిపెడుతుందా, సెల్ ఫోన్ లు ఉపయోగమా అని ఎగతాళి చేశారు.

యువత టెక్నాలజీని అందిపుచ్చుకుని పారిశ్రామిక వేత్తలుగా రాణించారు. ప్రపంచంలో అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం పొందుతున్నది మన తెలుగువారే. ఏదేశంలోనైనా ఖరీదైన ప్రాంతానికి పోతే అక్కడ మన తెలుగు మాట్లాడే వారు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. 2023-24లో 3 లక్షల 30 వేల మంది భారతీయులు అమెరికాలో చదువుకునేందుకు వెళ్లగా అందులో లక్షా 80 వేలమంది తెలుగువారే. అమెరికాలో 12వ భాష తెలుగు. మున్ముందు అన్ని దేశాల్లో తెలుగు ప్రాధాన్యత మరింత పెరుగుతుంది. యువత అవకాశాలు కోసం విదేశాలు వెళ్లారు. అయితే ఏ దేశంలోనైనా మనకు ఆమోదం రావాలంటే అక్కడి ప్రజలకు మనం సేవలు అందించాలి.

అదే సమయంలో జన్మభూమిని మర్చిపోకూడదు. కర్మభూమికి కూడా సేవలు చేయాలని నేను కోరుతున్నాను. నేడు ఏఐ, డీప్ టెక్నాలజీ యుగం నడుస్తోంది. ప్రతి ఇంటికీ ఒక ఐటీ ఉద్యోగి ఉండాలి. ప్రతి ఇంట్లో ఆంత్ర ప్రెన్యూర్ రావాలి. నేను సింగపూర్ పర్యటనలో ఒక మాట చెప్పాను. మనం పారిశ్రామిక వేత్తగా తయారై డబ్బు సంపాదిస్తే వాటిని మళ్లీ ఉపాధి కల్పనకు ఉపయోగించాలని పిలుపునిచ్చాను. ఆనాడు హైదరాబాద్ లో ఒక మంచి కన్వెన్షన్ సెంటర్ కట్టాలనుకుని దుబాయ్ ప్రభుత్వాన్ని సంప్రదించాను.

ఇక్కడ కన్వెన్షన్ సెంటర్ కడితే ఎమ్మార్ ప్రాపర్టీస్ లో విల్లాస్ కట్టేందుకు అనుమతి ఇస్తానని హామీ ఇచ్చాను. ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా నేను ఇలాంటివి తెచ్చాను. ఐటీ అభివృద్ధి కోసం హైటెక్ సిటీ కట్టాను. ప్రపంచమంతా తిరిగి కంపెనీలను తీసుకొచ్చాను. ఏపీ, తెలంగాణలోనే కాదు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తెలుగువారందరూ పరస్పరం సహకరించుకోవాలి. పేదరికం లేని సమాజం మన లక్ష్యం కావాలి. భారత్ బయోటెక్ ఎల్లా కృష్ణ ప్రపంచానికే కరోనా వ్యాక్సిన్ తయారుచేశారు. మన ప్రధాని 90 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ ఇచ్చారంటే అది హైదరాబాద్ నుంచి తయారుకావడం గర్వకారణం.

పీపీపీ విధానంలో సంపద సృష్టించవచ్చు. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. . ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5 % .దక్షణ కొరియా .5% గా ఉంది. జపాన్, చైనా, యూరప్ వంటి దేశాల్లో జనాభా తగ్గింది. ఇండియా నుంచి మనుషులను పంపమని జర్మనీ లాంటి దేశాలు కోరుతున్నారు. నీటి భద్రత , కరువు నివారణ కోసం గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు చేపట్టాము. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. ఏపీలో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి పెట్టాను. స్వర్ణాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాము. భవిష్యత్ లో డీప్ టెక్నాలజీ





దే హవా. వాట్సప్ గవర్నెన్స్ తీసుకొస్తున్నాం. ఆఫీస్ కు రాకుండా 150 సర్వీసులు ఇంటి నుంచే అందించే సౌలభ్యం తీసుకొస్తున్నాం.

### తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని సేవలు చేసిన మహానుభావులు:

ప్రపంచంలోనే తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ . తెలుగుకు విశేషరూపం ఎన్టీఆర్. పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించాడు. తెలుగుభాషకు వన్నె తెచ్చిన గిడుగు రామ్మూర్తి, తెలుగు భాషా వికాసానికి రామోజీరావు వంటి వారిని ఈ సందర్భంగా మనం స్మరించుకోవాలి.

పీవీ నరసింహారావు, వెంకయ్య నాయుడు, కోకా సుబ్బారావు, జస్టిస్ రమణ, నీలం సంజీవరెడ్డి, బాల యోగి వంటి తెలుగువారు ఉన్నత పదవుల్లో రాణించారు. కరణం మల్లీశ్వరి , పుల్లెల గోపీచంద్, కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, వీవీఎస్ లక్ష్మణ్, పీవి సింధు, పెండ్యాల హరికృష్ణ, వెంకటపతి రాజు, నితీష్ కుమార్ రెడ్డి వంటి తెలుగువారు ఎందరో క్రీడాకారులు తమ ప్రతిభ చాటారు. చెన్నై నుంచి హైదరాబాద్ కు సినీ పరిశ్రమను తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశాము. నేడు తెలుగు సినిమా ప్రపంచ స్థాయికి చేరింది. కూచిపూడి భరత నాట్యం,బతుకమ్మ మన సంస్కృతికి అద్దం పడుతున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు.

### పలువురు ప్రముఖులను సన్మానించిన సీఎం చంద్రబాబు:

వివిధ రంగాల్లో నిష్ణాతులైన తెలుగువారికి బిజినెస్ అవార్డులను సీఎం చంద్రబాబు అందించారు. ఈ సందర్భంగావరల్డ్ తెలుగు ఫెడరేషన్ సావనీర్, తెలుగు ఏంజిల్స్ పేరుతోస్టార్టప్ లోగోను ఆయన లాంచ్ చేశారు.

## పేపరు మిల్లు కార్మికులకు అన్యాయం జరగనివ్వను

(మొదటిపేజీ తరువాయి..)

కార్మికుల సమస్య గురించి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి ఆధ్వర్యంలో మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణలు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు.

సమస్య ఏమిటని ఇప్పటికి ఎన్ని అగ్రిమెంట్లు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడిగారు. వైసీపీ హయాంలో వేతన ఒప్పందంపై జాప్యం చేస్తూ వచ్చిందని, గతంలో జేసీఎల్ సమక్షంలో, ప్రజా ప్రతినిధుల సమక్షంలో వేతన ఒప్పందంపై చర్చలు జరిగాయని తెలిపారు. ముఖ్యంగా గత డిసెంబరు 24న జిల్లా కలెక్టర్ సమక్షంలో జరిగిన సమావేశంలో రూ 3,500 మించి జీతం పెంపు చేయడం తమ చేతుల్లో లేదని మేనేజ్ మెంట్ తేల్చేసిందని తెలిపారు.అయితే గతంలో చేసిన ఒప్పందంలో పేపరుమిల్లు కార్మికులకు రూ.9 వేలు పెరిగిందని చంద్రబాబుకు వివరిస్తూ, ఈసారి కూడా కార్మికులకు న్యాయం జరిగేలా చూడాల్సి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు స్పందిస్తూ, పేపరు మిల్లు యాజమాన్య తీరుపై అసహనం వ్యక్తంచేస్తూ, కార్మికులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వ బోమని, వారికి న్యాయం చేస్తామని సీఎం భరోసా ఇచ్చారు. సమస్య పరిష్కారం కోసం ఉన్నతస్థాయి కమిటీ వేయాలని అడిషనల్ సెక్రటరీ కార్తికేయ మిశ్రాను ఆదేశించారు.



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ -2025 డైరీని అమరావతిలోని సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ సాయి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రఘునాథరెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే.కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, జనవరి 2025

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, జనవరి 2025



3

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, జనవరి 2025

# బుడమేరు వరదలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు

- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నగర ప్రజలు నష్టపోయారు
- బుడమేరు పునర్నిర్మాణానికి అధికారులతో కలసి ప్రణాళికలు సిద్ధం
- గత ప్రభుత్వం బుడమేరుకు రూపాయి కూడా ఖర్చు చేయలేదు
- మంత్రులు పి. నారాయణ, నిమ్మల రామానాయుడు

**విజయవాడ:** బుడమేరు వరద నియంత్రణపై విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ ఆఫీస్‌లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణలు ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్ష చేశారు.

ఈ సమీక్షా సమావేశానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇరిగేషన్ ఈఎన్సీ వెంకటేశ్వరావు లతో పాటు ఇరిగేషన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమగ్ర నివేదిక అందించేందుకు ఆయా శాఖల అధికారులతో బుడమేరుపై సమగ్ర సమీక్ష చేశారు.

గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృత్తం కాకుండా, ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలు ఇప్పటికే నాలుగుసార్లు బుడమేరు వరదలపై ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా సమీక్షలు చేయడం జరిగింది. అదేవిధంగా వరదల సమయంలో బుడమేరు నుంచి వెళ్లే ప్రవాహ వేగాన్ని పెంచడంతోపాటు 40,000 క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునే విధంగా భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

సమీక్ష అనంతరం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. బుడమేరు నష్టాన్ని అందరం చూశామని, ఒక్కరోజే 50,000 క్యూసెక్కుల వరద నీరు రావడం, మూడు చోట్ల గండ్లు పడటం జరిగాయన్నారు. ముఖ్యమంత్రి అపార అనుభవంతో వరదల నుంచి ప్రజలను గట్టెకించగలిగామన్నారు. భవిష్యత్‌లో బుడమేరు వరదల నుంచి ప్రజలను కాపాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు దీనిపై సమగ్ర నివేదిక అందించేలా ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్ష చేశామన్నారు.

బుడమేరు డైవర్షన్ కెనాల్ కెపాసిటీ ప్రస్తుతం 17,500 క్యూసెక్కుల నుంచి 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు అందిస్తామన్నారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్ధ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేశామన్నారు.

2014-19 కాలంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేలా రూ. 464 కోట్లతో టెండర్లు అప్పగించి 80 శాతం పనులు కూడా పూర్తి చేశామన్నారు. అయితే గత ప్రభుత్వం బుడమేరు విస్తరణకు నిధులు ఉన్నా మిగిలిన 20 శాతం పనులకు సంబంధించి తట్ట మట్టిగాని, బస్తా సిమెంట్ పని గాని వేయలేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పాపం ఫలితమే బుడమేరు ముంపుకు కారణమన్నారు. అంతేకాకుండా దానికి విజయ వాడ నగర ప్రజలు మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు.

2014-19 కాలంలోనే ఎనికేపాడు యూటీ నుండి కొల్లేరు వరకు వెళ్ళే ఛానల్ విస్తరణ పనులను గత ప్రభుత్వం



రద్దు చేసిందన్నారు. బుడమేరు ఛానెల్ కు సమాంతరంగా ఓల్డ్ ఛానెల్ ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కొల్లేరు నుంచి ఎటువంటి అడ్డంకులు లేకుండా సముద్రానికి వెళ్లేలా ఉప్పుటేరు ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇదే అంశం మీద ఈ నెల 18న మరోసారి సమీక్ష చేస్తామన్నారు.

మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి నారాయణ మాట్లా డుతూ బుడమేరు వరదల వల్ల విజయవాడ నగరంలోని 34 వార్డుల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యమంగా 5 లక్షల మంది 4 రోజులు నీళ్ళలోనే ఉండటం బాధాకర మన్నారు. ఆ సమయంలో వారికి కనీసం రోజు వారీ అవసరాలకు కూడా నీరు అందని పరిస్థితి ఉందన్నారు.

అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన స్ఫూర్తితో ప్రజలకు రోజుకు 20 నుంచి 30 లక్షల డ్రింకింగ్ వాటర్ బాటిళ్ళు పంపిణీ చేశామన్నారు. వాటర్ బాటిళ్ళ పంపిణీని కూడా కొద్దిమంది రాజకీయం చేసారన్నారు. అయితే మేము ప్రజలకు ఏది అవసరమో అదే అందించామన్నారు.

గత ప్రభుత్వం బుడమేరు టెండర్లు రద్దు చేయకుండా ఉంటే విజయవాడకు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బుడమేరు వరదలకు గత ప్రభుత్వమే కారణమన్నారు. మరోసారి జనవరి 18 న మూడు శాఖల అధికారులతో ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ శాఖలతో సమావేశం అవుతామన్నారు. భవిష్యత్తులో విజయవాడ నగరానికి వరద సమస్య లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష చేశామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వరద నియంత్రణ చర్యలు చేపట్టడం పై చర్చించామన్నారు.

బుడమేరు, కృష్ణానదికి ఒకేసారి వరద వస్తే ఏం చేయాలన్నదానిపై కూడా ప్రధానంగా చర్చించామన్నారు. దీనిపై డిజాస్టర్ మేనేజ్మెంట్‌తో కూడా చర్చించాల్సి ఉందన్నారు. ఒక పక్క రాష్ట్ర ఖజానా కూడా ఖాళీ అయిన పరిస్థితి ఉందని అయితే గత ప్రభుత్వం సరైన ఫైనాన్స్ ప్లానింగ్ చేయక పోవడం వల్ల ఇబ్బందులున్నాయన్నారు. ముఖ్యమంత్రి అపార అనుభవం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇప్పుడిప్పుడే గాడిన పడుతుందన్నారు. బుడమేరు వరద నియంత్రణ కు సంబంధించి కేంద్రానికి నివేదించి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరతామన్నారు.

# రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- RoFR పట్టాలు సాగు చేసుకుంటున్న రైతుల ఇబ్బందులకు చెక్ పెట్టాలి
- అన్ సర్వే ల్యాండ్స్‌కు కొత్త నెంబర్లు కేటాయించాలి
- మండలాల వారీగా రీ సర్వే చేపట్టాలి
- సన్న, చిన్నకారు రైతు భూ సమస్యలను పరిష్కరించాలి
- దేవాదాయ భూముల వివరాలు క్రమబద్ధీకరించాలి
- రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ కొలుసు పార్థసారథి




**విజయవాడ:** అటవీ భూములకు RoFR పట్టాలు ఇచ్చినా అటవీ శాఖాధికారులు సాగు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు వెల్లువెత్తుతున్నాయి, వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి సమస్యలకు చెక్ పెట్టి రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కోరారు.

మంగళగిరి సీసీఎల్ఏ రాష్ట్ర కార్యాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ప్రాంతీయ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సు దృష్టికి మంత్రి పార్థసారథి పలు సమస్యలను తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. అటవీ సరిహద్దుల్లో ఇచ్చిన ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులు సాగు చేసుకుంటున్నారని, కానీ అటవీ పరిధి విషయంలో అధికారులు మారిన ప్రతిసారి ఇది అటవీ భూమి సాగు చేయకూడదని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రి పార్థసారథి తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ, అటవీ జాయింట్ కమిటీ ఏర్పాటు చేసి సర్వే చేసి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

ఆన్ సర్వే ల్యాండ్స్‌కు నూతన నెంబర్లు కేటాయించాలని మంత్రి పార్థసారథి కోరారు. అన్ సర్వే ల్యాండ్ సాగు చేసుకుంటున్న రైతుల ఇబ్బందులను గుర్తించి వారి సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. అలాగే గతంలో అటవీ భూమిగా నమోదై ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను అందించాలని కోరారు. అభివృద్ధిలో భాగంగా పరిశ్రమలకు భూములు కేటాయిస్తున్నామని అలాగే సన్న, చిన్నకారు రైతులకు కూడా సాగు భూమి పట్టాలు ఇవ్వాలని కోరారు.

ఇక ప్రధాన సమస్య ఆన్ లైన్ నమోదైన వివరాలను సైతం కొందరు మండల స్థాయి అధికారులు మార్పులు చేస్తున్నారన్నారు. వాటితో గ్రామాల్లో సమస్యలు పెరిగిపోతున్నాయని, జిల్లా ఉన్నతాధికారులు అలాంటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే ఆన్ లైన్ లో మార్పులు చేసిన సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సాగు భూములకు పట్టాలు ఉంటాయి, పట్టాదారు పాస్ పుస్తకాలు ఉంటాయి, యాజమాన్య ధృవీకరణ పత్రాలు అన్నీ ఉన్నా కాని సదరు యజమానులు ఇతర ప్రాంతాల్లో ఉండ టాన్ని అవకాశంగా తీసుకుని ఆక్రమణలు జరుగుతున్నాయని వాటికి చెక్ పెట్టి వాస్తవ యాజమానులకు న్యాయం చేయాలన్నారు. అలాగే దేవాలయాలకు వందల ఎకరాలను దాతలు దానం చేయడం జరిగిందని, కానీ అవి ఆక్రమణల్లో ఉన్నాయని, దేవాలయ భూసమస్యలను పరిష్కరించాలని కోరారు. నూజివీడు, ఉయ్యూరు తదితర ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని ఉంటున్న గృహాలకు సంబంధించి ఇటీవల వక్ఫ్ ఆస్థులంటూ క్లెయిమ్ చేయడంపై ఆ ప్రాంత ప్రజలు మల్లగుల్లాలు పడుతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారానికి రికార్డులు పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

ఈ సదస్సులో ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు బొండా ఉమా మహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, గద్దే రామ్మోహన్, వసంత కృష్ణ ప్రసాద్, రాజగోపాల శ్రీరామ్ (తాతయ్య), వర్ల కుమార్ రాజా, కొలికపూడి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు రామరాజు, అశోక్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోదియా, సీసీఎల్ఏ జయలక్ష్మీ, 12 జిల్లాల కలెక్టర్లు, జేసీలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమం & వైద్య విద్య శాఖ మాత్యులు మరియు ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వెలగపూడి సచివాలయం నందు శుక్రవారం నాడు కలసి నందిగామ మున్సిపాలిటీలో ప్రస్తుతమున్న డివిఆర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి) ప్రదేశంలో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం ఏర్పాటు చేయుట తదితర అంశములపై హాస్పటల్ కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మరియు హాస్పిటల్ సిబ్బందితో కలసి మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో చర్చించారు.



# ఉద్యోగుల మంచి కోరుకునే ప్రభుత్వం మాది

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి:** ఉద్యోగుల సంక్షేమంతో పాటు వాళ్ల మంచి కోరుకునే ప్రభుత్వం తమదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ను శుక్రవారం మంత్రి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీటే వేస్తుంటారన్నారు. 2014లో రాష్ట్రం విడిపోయి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ఉద్యోగులకు సీఎం చంద్రబాబునాయుడు 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చారన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఉద్యోగులకు షెల్టర్ వంటి సౌకర్యాలు కల్పించారన్నారు. తరవాత వచ్చిన జగన్ ఉద్యోగులను అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు.

ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ ఖాతాలను నిధులను సైతం పక్కదారి పట్టించారన్నారు. జీతాలు సైతం ఒకటో తేదీన ఇవ్వకుండా ఉద్యోగులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన ఉద్యోగులను తప్పుడు కేసులతో వేధింపులకు పాల్పడ్డారన్నారు. 'సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందిని, మీ మంచి కోరుకునే ప్రభుత్వ మాది' అని మంత్రి తెలిపారు.

ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లించారన్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవితను ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీఆర్ విఠల్, ఆ సంఘ ప్రతినిధులు పామర్తి ఏసురాజు, ప్రసాద్, శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# రాజధాని అవసరాలపై దృష్టి పెడదాం

- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రణాళికలివ్వండి
- బకాయి వసూలుపై దృష్టి పెట్టడండి
- మంజీరా పైప్‌లైన్‌కు ప్రత్యామ్నాయ లైన్ రూపొందించండి
- జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు
- హెచ్ఎండబ్ల్యుఎస్‌తో సీఎం రేవంత్‌రెడ్డి తొలి భేటీ

**హైదరాబాద్:** రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారు లను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా ఫ్యూచర్ ప్లాన్ ఉండాలని దిశానిర్దేశం చేశారు.



ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శుక్రవారం హైదరాబాద్ జల మండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హెూదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది.

హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశించిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండి అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు.

ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు.

ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్లు తయారు చేయించాలని చెప్పారు.

మంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు.

ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, జనవరి 2025


# సజ్జల దోచుకున్న సంపదను కూటమి కక్కిస్తుంది!

◆ తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



మంగళగిరి, మహానాడు: సజ్జల దోచుకున్న ప్రైవేటు ఆస్తులు, ప్రభుత్వ సంపద కూటమి ప్రభుత్వం కోరలు తీసి కక్కిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్(ఏపీఎస్ఏఎం) వైస్ చైర్మన్, తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ పాపాలు నేడు ప్రజలకు శాపాలయ్యాయి. జగన్ పాలనలో అనేక రంగాలు అణగారిపోయాయి. జగన్ అండ్ కో ప్రభుత్వ ఖజానాను, ప్రకృతి సంపదను అడ్డంగా దోచేశారని ఆరోపించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... అవకాశాల మేరకు అనేక పాపాలు చేశారు. రోజుకో అవినీతి బయటపడుతోంది. జగన్ మదిలోని మాటలు సజ్జల ద్వారా బయటపడేది.

తెనెలొలుకు మాటలతో అటవీ భూముల్ని తెగ దోచేసిన వ్యక్తి సజ్జల. సామాన్య జర్నలిస్టు సజ్జల వేల కోట్లకు అధిపతి ఎలా అయ్యాడో చెప్పగలరా? రాష్ట్రంలో13 లక్షల ఎకరాల భూమి వైసీపీ నాయకులు కబ్జా చేశారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో సజ్జల వేలాది ఎకరాల భూమి కబ్జా చేసింది వాస్తవం కాదా? మీడియా ముందు కబుర్లు చెప్పడంకాదు.. సజ్జలపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలి. సీకే దిన్నెలో సర్వే నెంబర్ 1629లో 52 ఎకరాలు సజ్జల, అతని సోదరులు ఆక్రమించలేదా? కోట్లకు పెడిగెలెత్తిన సజ్జల ఎలా ఎదిగాడో తోటి జర్నలిస్టులకు తెలపాలి.

ప్రభుత్వ సంపదను రక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. జగన్ రెడ్డి పాలనలో గత ఐదేళ్లు రాష్ట్రం అంతా భూ భక్షకుల కబంధ హస్తాలలో ఊపిరాడక అల్లాడిపోయింది. జగన్ రెడ్డి అండ్ కో రాష్ట్రమంతా భూ కబ్జాలతో ఆంధ్రప్రదేశ్ ను అస్తవ్యస్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో గ్రామ సర్వీసు ఇనామ్ ల్యాండ్ 1,38,848 ఎకరాలు, చుక్కల భూములు 1,94, 232 ఎకరాలు, షరతుల గల పట్టా భూములు 33,441 ఎకరాలు కలిసి మొత్తం 13, 59,806 ఎకరాలు గత వైసీపీ ప్రభుత్వం కబ్జా చేసింది. అందులో 4.21 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. అంటే దాదాపు 45 శాతం భూములు కబ్జా కు గురయ్యాయంటే రాష్ట్రాన్ని ఏవిధంగా దోచుకున్నారో ఆలోచిస్తే మతిపోతుంది.

వైసీపీ హయాంలో జగన్ రెడ్డి సలహాదారుడు, సకల శాఖా మంత్రిగా పేరుపొందిన సజ్జల రామకృష్ణారెడ్డి ఏకంగా కోట్ల విలువైన అటవీ భూములనే స్వాహా చేశారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా సజ్జలు సోదరులు అధికారాన్ని అడ్డంపెట్టుకుని అటవీ భూములను కబ్జా చేశారు.. అంతేకాదు కాల్వలు, కుంటలను కూడా ఆక్రమించారు. కడప నగర శివారులోని సీకేదిన్నె రెవెన్యూ పొలంలో చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిని అనుకోని భూములు, రాయచోటిలో గువ్వల చెరువు నుండి ఘాట్ రోడ్డు వరకు భూములను ఆక్రమించారు. అంతే కాదు కడప వైసీపీ నేతలకు ఫామ్ హౌస్ లు ఉన్నాయి.. అక్కడే జగన్ బందిపోటు ముఠా అంతా రేవ్ పార్టీలను నిర్వహిస్తుంటారు.

సీకెదిన్నె రెవెన్యూ పొలంలో సర్వే నం.1629లో ఉన్న 11,129 ఎకరాల్లో 52 ఎకరాలు సజ్జల, అతని సోదరులు ఆక్రమించారు. ఇక్కడ సజ్జల ఎస్టేట్ కు సంబంధించి మొత్తం 206 ఎకరాల భూమి ఉంటే, ఇందులో పట్టా భూమి 146.75 ఎకరాలు, ప్రభుత్వ భూమి 10.2 ఎకరాలు, డీకేటీ 5.14 ఎకరాలు, చుక్కలు భూమి 2.02 ఉంటే... అటవీ భూమి 52 ఎకరాలను ఆక్రమించేశారు. కబ్జా చేసిన అటవీ ప్రాంతంలో మామిడి, నేరేడే, టేకు ఇతర పంటలు సాగు చేస్తూ ఆక్రమ సంపాదనకు తెరతీశారు. ఆ కబ్జా చేసిన ప్రాంతాలకు కుటుంబ సభ్యులే తప్ప, బయట వ్యక్తులను అనుమతించడం అసాధ్యం.. అంటే ఏవిధంగా అటవీ సంపదలను కొల్లగొడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. 1993లో ప్రభుత్వం రాజానాయక్ భార్య బుక్కాదేవి పేరిట 34 సెంట్లు, బుక్కే ముత్యాలమ్మ పేరిట 1.30 ఎకరాలను ఇస్తే వాటి రాజానాయక్ నుండి బలవంతంగా లాక్కుని సజ్జల తన ఎస్టేట్లో కలిపేసుకున్నారు. రాజానాయక్ కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తే ఏమి చేస్తావో చేసుకో అంటూ బెదిరించి దౌర్జన్యానికి పాల్పడ్డారు. నెల్లూరు సెజ్ సమీపంలో 40 ఎకరాల స్థల దుర్వినియోగంలో సజ్జల భార్గవ రెడ్డి, సెల్కాన్ సీఎండీ వై.గురు అసహజంగా పాల్గొన్నారని ఆరోపణలు ఉన్నాయి.

కుప్పం సమీపంలో గ్రానైట్ తవ్వకాల్లో సజ్జల రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. సజ్జల జర్నలిజాన్ని అడ్డం పెట్టుకొని జగన్ రాజ్యంలో పాగా వేశారు. రాష్ట్రంలో అవినీతికి తెరలేపారు. దీనికి శిక్ష పడక తప్పదు. సజ్జల ముక్కు నేలకు రాసి, తప్పును అంగీకరించి కొట్టేసిన భూముల్ని తక్షణం అప్పగించాలి. లేకుంటే ప్రజల పక్షాన ఉన్న ఈ కూటమి ప్రభుత్వం కబ్జాకోరులను వదలదు. శిక్ష అనుభవించడానికి సజ్జల సిద్ధంగా ఉండాలి. శిక్ష అనుభవించి తీరాలి. దోచుకున్నది ప్రజానికానికి, ప్రభుత్వానికి స్వాధీన పరచాలి.

# ప్రశాంత్ కిశోర్ ఆమరణ దీక్ష

పాట్నా: జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, ఎన్నికల వ్యూహకర్త, ప్రశాంత్ కిశోర్ ఆమరణ దీక్ష చేపట్టారు. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ ఆయన దీక్ష చేపట్టారు. ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, పరీక్షలను మళ్లీ నిర్వహించాలని పరీక్షలు రాసిన అభ్యర్థులు డిమాండ్ చేశారు. పరీక్షలను మళ్లీ నిర్వహించే ప్రసక్తేలేదని అధికారులు తేల్చి చెప్పారు. దీంతో, గత రెండు వారాలుగా పరీక్షలు రాసిన అభ్యర్థులు తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడుతున్నారు. వీరికి మద్దతుగా ఆమరణ దీక్ష చేపట్టారు. ప్రిలిమినరీ పరీక్షలను మళ్లీ నిర్వహించాలని ప్రశాంత్ కిశోర్ డిమాండ్ చేశారు.



# గ్రామ సభలతో రెవెన్యూ సమస్యల పరిష్కారం

◆ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి, మహానాడు: గ్రామ సభల ద్వారా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లిలోని వడ్డవల్లి ఆంజనేయస్వామి గుడి దగ్గర జరిగిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే హాజరై, మాట్లాడారు. ప్రజల సమస్యలు పరిష్కార దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 2019లో జగన్ సైకో ముఠా గద్దెనెక్కగానే భూ బకాసురుల్లా ప్రజల భూములపైన పడ్డారు.. సైకో జగన్ ముఠా బారిన పడి భూములు కోల్పోయిన వారికి అండగా రెవెన్యూ సదస్సులు నిలుస్తున్నాయన్నారు.

గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందని, ఈ సమయంలో తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలను భూ యజమానులు అధికారులు దృష్టికి తీసుకురావచ్చు తెలిపారు. ప్రజల, ప్రభుత్వాస్తుల రక్షణకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. మీ భూమికి భద్రత కల్పించే బాధ్యత మాది అని మీకు మాటిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోని ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల విద్యకు కృషి చేసిన సావిత్రిబాయి పూలే

◆ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి, మహానాడు:

బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రి బాయి పూలే... అట్టడుగు వర్గాలు, మహిళల విద్య కోసం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి బాయీ పూలే దేశంలోనే మొట్టమొదటి బాలికా పాఠశాలను ఆమె నెలకొల్పారన్నారు. విద్యతోనే మహిళలకు గౌరవం లభిస్తుందని నమ్మిన వ్యక్తి అని అన్నారు.

ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. సామాజిక సంస్కర్తగా, రచయితగా స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలని కొనియాడారు. చివరి క్షణం వరకూ నమ్మిన సిద్ధాంతాల కోసం అలుపెరగని పోరాటం యోధురాలన్నారు. వితంతు వివాహాలు జరిపిన మహోన్నతురాలు సావిత్రభాయి పూలే అని, తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో కొనసాగారని మంత్రి సవిత తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, డైరెక్టర్లు శౌంఠి శివరామప్రసాద్, శింగం వెంకన్న, వల్లూరి మధుసూదనరావు, టీడీపీ నాయకులు వేములకొండ శ్రీనివాసరావు, మరకా శ్రీనివాసయాదవ్, పేరేపి ఈశ్వరరావు, కత్తుల మణికంఠ, బదుగు తిరుపతిరావు, పిరియా సోమేశ్వరరావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# దక్షిణ భారతదేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దు చేయాలి

గుంటూరు, మహానాడు:

దక్షిణ భారతదేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దు చేయాలి. హిందువులు మాత్రమే దేవాలయాలపై ధార్మిక సంఘాలుగా ఏర్పాటు చేసి దేవాలయాలకు విముక్తి కల్పించాలి, ప్రతి ఇంటి నుండి అంతా బయలుదేరి ఈ నెల అయిదో తేదీన గన్నవరం వద్ద జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని తాళ్లాయపాలెం శివ స్వామీజీ పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్(వీహెచ్పి) ఆధ్వర్యంలో గన్నవరం విమానాశ్రయం సమీపంలో జరుగబోవు హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు సంబంధించి విలేకరుల సమావేశం సామాజిక సామరసత వేదిక రాష్ట్ర కార్యదర్శి దర్శనపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అరండల్ పేటలోని మోహన రంగనాయక స్వామి దేవస్థానంలో జరిగినది. విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా తాళ్లాయపాలెం శివ స్వామీజీ విచ్చేసి, మాట్లాడారు. హిందు ధార్మిక సంఘాల ప్రతినిధులు, లక్షలాదిగా హిందువులు పాల్గొనే హైందవ శంఖారావం సభలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశాం.. లక్షలాది మంది హిందువులు పాల్గొనే విధంగా సభా ప్రాంగణాన్ని తీర్చి దిద్దామని తెలిపారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే, వీహెచ్పీ ఆధ్వర్యంలో జరగనున్న హైందవ శంఖారావం సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి. దేవాదాయ ధర్మాదాయ శాఖకు పూర్తిగా రద్దు చేయాలి. ధార్మిక మండలి ఆధ్వర్యంలో నిర్వహించు కునేలా చర్యలు చేపట్టాలి. దేవాలయాలు విముక్తి కోసం ఈ ఉద్యమం మొదలైంది. వివిధ పీఠాధిపతులు ఈ సభకు వస్తున్నారు.

ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ కల్లగంటి నాగార్జున (జిల్లా సంఘచాలక్), దావులూరి నరేంద్ర గౌతమ్(హిందూ ధార్మిక మండలి ప్రాంత కార్యదర్శి), బజరంగ్ రామకృష్ణ(గో సంరక్షణ సమితి అధ్యక్షుడు), చిరుమామిళ్ల గోపి(విశ్వహిందూ పరిషత్, సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు), పెద్దింటి కృష్ణ చైతన్య, వక్కలగడ్డ రాజగోపాల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

◆ 2030 నాటికి 20 ఏళ్ల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

◆ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి AI, ఫ్యూచర్ సిటీలు రీజినల్ రింగ్ రోడ్డు

◆ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపై స్టేక్ హెూల్డర్స్తో ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం గ్రీన్ పవర్ రంగంలో అద్భుత విజయాలను సాధించి, దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలు స్తోందని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాంకేతికత, ఫార్మాస్యూటికల్స్, ఉత్పత్తి, వ్యవసాయా రంగాల అభివృద్ధికి కేంద్రంగా ఉద్భవించిందన్నారు. స్వచ్ఛమైన శక్తి వనరుల వినియోగంలో ముందంజ వేస్తూ, తెలంగాణ 11,399 గ్రీన్ పవర్ సామర్థ్యాన్ని సొంతం చేసుకుని, 2030 నాటికి 20,000 మెగావాట్ల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ముందుకు సాగుతోందన్నారు.

### రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు

ఫ్యూచర్ సిటీ: విస్తరిస్తున్న పట్టణ జనాభా అవసరాలను తీర్చే ఆకుపచ్చ మరియు స్థిరమైన పట్టణ పర్యావరణ వ్యవస్థ రూపకల్పనకు శ్రీకారం చుట్టామన్నారు.

**AI సిటీ:** హైదరాబాద్ సమీపంలో అత్యాధునిక కృత్రిమ మేధస్సు మరియు స్మార్ట్ టెక్నాలజీలతో ఆధునిక నగర అభివృద్ధి.

ఫార్మా సిటీ: తెలంగాణను గ్లోబల్ ఫార్మాస్యూటికల్ హబ్గా తీర్చిదిద్దుతూ, లైఫ్ సైన్సెస్ రంగంలో అగ్రగామిగా మార్చడం.

మెరుగైన కనెక్టివిటీ: నాల్గవ నగరం రీజినల్ రింగ్ రోడ్



(RRR), మెట్రో రైలు విస్తరణ, , విమానాశ్రయం, పారిశ్రామిక కారిడార్తోరాష్ట్రాన్ని లాజిస్టిక్స్ పవర్హౌస్గా మారుస్తున్నాయి.

### పునరుత్పత్తి శక్తి సామర్థ్యాలు:

ప్రస్తుత పునరుత్పత్తి శక్తి సామర్థ్యం 11,399 మెగావాట్లు, 7,889 మెగావాట్ల సౌరశక్తి,,2,518 మెగావాట్ల జలశక్తి, 771 మెగావాట్ల పంపిణీ పునరుత్పత్తి శక్తి, 221 మెగావాట్ల ఇతర పునరుత్పత్తి శక్తి (128 మెగావాట్లు పవన శక్తి) శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల్లో పంప్డ్ స్టోరేజ్ వున్నాయిల. ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు మరియు గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ వంటి ఆధునిక పరిష్కారాలు పరిశీలనలో ఉన్నాయి. 54,717 మెగావాట్ల గాలివస్తు సామర్థ్యం కలిగి, దేశంలో టాప్-8 రాష్ట్రాలలో ఒకటిగా నిలుస్తోంది.

విద్యు వాహన (EV) అభివృద్ధి, 872 EV ఛార్జింగ్ స్టేషన్లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.

FY 24లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 15,623 MW నుండి, FY 30 నాటికి 24,215 MW, FY 35 నాటికి 31,809 MW వరకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు.

### 2030 నాటికి 20,000 మెగావాట్లు చేరుకునే లక్ష్యం

ఈ డిమాండ్ను నెరవేర్చేందుకు స్వచ్ఛమైన, నమ్మదగిన, సరసమైన, మరియు స్థిరమైన శక్తి వనరులు ముఖ్యమైనవి. తెలంగాణ రాష్ట్రం 54,717 మెగావాట్లకు పైగా గాలివస్తు సామర్థ్యాన్ని కలిగి ఉంది. అదనంగా, 300 సూర్యకాంతి రోజులతో రాష్ట్రం ఫోటోవోల్టిక్ సోలార్ ప్రాజెక్టులకు అనుకూలమైన ప్రాంతంగా నిలుస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ, మరియు పంప్డ్ స్టోరేజ్ వంటి ఆధునిక పద్ధతులను ప్రోత్సహిస్తోంది.

### సమగ్ర ప్రగతి

విద్యుత్ వాహన చార్జింగ్ స్టేషన్ల సంఖ్య ప్రస్తుతం 872కి చేరుకుంది. పారిశ్రామికవేత్తలకు పన్ను మినహాయింపులు, చెల్లింపుల సబ్సిడీలు వంటి ప్రోత్సాహకాలు అందించడం ద్వారా పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. అంతేకాక, వ్యర్థాలను శక్తిగా మార్చడం వంటి ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది.

### ప్రజలకు అందుబాటులో విద్యుత్

తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం ప్రజల జీవితాలను మెరుగు పరచడంతో పాటు శక్తి వినియోగంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం. ఈ క్రమంలో రాష్ట్రం మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టింది.

### జాతీయ స్థాయి పోటీ

తెలంగాణ పునరుత్పత్తి శక్తి రంగంలో ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉంది. ఈ రంగంలో రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయి.

### సమగ్రమైన పెట్టుబడులు

ప్రస్తుత పునరుత్పత్తి శక్తి ప్రాజెక్టుల ద్వారా వేలాది కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడానికి రాష్ట్రం సుస్పష్టమైన విధానాలను అమలు చేస్తోంది.

### రాబోయే లక్ష్యాలు

2030 నాటికి 20,000 మెగావాట్ల సామర్థ్యాన్ని చేరుకోవడం మాత్రమే కాకుండా, తెలంగాణ గ్రీన్ ఎనర్జీ హబ్గా మారాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది..

తెలంగాణ పునరుత్పత్తి శక్తి రంగంలో సాధిస్తున్న ఈ అద్భుత విజయాలు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తూ, శక్తి వినియోగంలో స్వచ్ఛమైన మార్గాలను అనుసరించే దేశానికే ఒక దిశానిర్దేశం అందిస్తున్నాయి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, జనవరి 2025



# సీఎం చంద్రబాబు అధికార నివాసంగా కరకట్ట భవనం

**విజయవాడ, మహానాడు:** ఏపీలో ఉండవల్లిలో కృష్ణానది కరకట్టపై ఉన్న నివాసాన్ని సీఎం చంద్రబాబు అధికార నివాసంగా ప్రభుత్వం ప్రకటించింది. 2024 జూన్ 12 నుంచి సీఎం అధికారిక నివాసంగా గుర్తిస్తూ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు.

లింగమనేని రమేశ్ ఆ ఇంటికి టైటిల్దారుగా ఉన్నప్పటికీ చంద్రబాబు ఆ నివాసంలో కొన్నేళ్లుగా నివసిస్తున్నారు. ప్రతిపక్ష నేతగా, సీఎం హోదాలోనూ అదే నివాసంలో చంద్రబాబు ఉంటున్నారు.









## అధునాతన సాంకేతికతపై అవగాహన కోసం...
# ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్!

- స్కూళ్ల వద్దకే వెళ్లి అవగాహన కల్పించేలా వాహనాలకు రూపకల్పన
- నమూనా వాహనాన్ని పరిశీలించిన మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎల్‌వోటీ) వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో

ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ ను ప్రభుత్వం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలోని విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికలను వివరించే లక్ష్యంతో ప్రారంభించనున్న ఈ నమూనా వాహనాన్ని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో శుక్రవారం పరిశీలించారు.

పైలట్ ప్రాజెక్టుగా ఈ వాహనం మంగళగిరిలోని స్కూళ్లకి వెళ్లి పిల్లల్లో అవగాహన కల్పిస్తుంది. ఆ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని స్కూళ్లకు ఇటువంటి వాహనాలను పంపిస్తారు. పరివర్తనాత్మక నైపుణ్య అవకాశాలను విద్యార్థుల వద్దకే తీసుకెళ్లేందుకు ఇన్ఫోసిస్ భాగస్వామ్యం కావడం అభినందనీయమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా విజన్, ఈఎస్‌జీ విజన్ 2030కి (ఎన్విరాన్‌మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) లక్ష్యాలకు అనుగుణంగా మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్, ఎస్‌టీఈఎం లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ లక్ష్యం.

ఏపీ స్కిల్ డెవలప్ మెంట్-ఇన్ఫోసిస్ సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తారు. ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్, మైక్రో కంట్రోలర్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగాలపై ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా విద్యార్థులకు బేసిక్ స్కిల్ అందించడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. ఏపీ మేకర్ ల్యాబ్‌లో 90 నిమిషాల వ్యవధిలో ఇంటరాక్టివ్ లెర్నింగ్ సెషన్ ఉంటుంది. తర్వాత విద్యార్థుల



ఆసక్తిని బట్టి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు ప్లాట్‌ఫారమ్ ద్వారా ఉచితంగా వివిధ కోర్సులు నేర్చుకోవడానికి అవకాశం కల్పించి, వరల్డ్ క్లాస్ టెక్నాలజీ సర్టిఫికేషన్ అందజేస్తారు. మొబైల్ ల్యాబ్‌లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్ లు, వర్క్‌స్టేషన్‌లు, ప్రయోగాల కోసం కిట్‌లతో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.

ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ రూ.5 కోట్లతో ల్యాబ్‌తో కూడిన బస్సు ఏర్పాటు చేయడం తో పాటు ప్రతి ఏడాది రూ. 40 లక్షల నిర్వహణ వ్యయాన్ని భరించడమేగాక విద్యార్థులకు కోర్సు కంటెంట్ తో పాటు ట్రైనర్ సపోర్టు అందిస్తుంది. ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ ఒక్కో విద్యార్థికి సగటున రూ. 1,500



ఖర్చుచేస్తుంది. ఈ కార్యక్రమం కింద ప్రతి మూడునెలలకు 4,800 మంది విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిరోజూ 20 మంది విద్యార్థులతో కూడిన నాలుగు బ్యాచ్ లకు అవగాహన కల్పించాలన్నది ప్రధాన లక్ష్యమని ఇన్ఫోసిస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి జి. గణేష్ కుమార్, నర్సరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఇన్ఫోసిస్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన
# మాత్రపు జెస్సీరాజ్ కుటుంబం

- స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్‌ను అభినందించిన మంత్రి
- అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా

**ఉండవల్లి, మహానాడు:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2025 అవార్డు అందుకున్న గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి మాత్రపు జెస్సీ రాజ్ కుటుంబంతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్కేటింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి బాలపురస్కార్ అవార్డు అందుకున్న జెస్సీరాజ్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

**సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి. 'మనకున్నది ఒకే ఒక శత్రువు, ఆ శత్రువే అజ్ఞానం. విద్యావంతులమై ఆ శత్రువుని తుదముట్టించడమే మన లక్ష్యం' అని నినదించారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన చైతన్యం తీసుకువచ్చిన ధీశాలి సావిత్రిబాయి. తాను అనుకున్న లక్ష్య సాధన కోసం చివరి శ్వాస వరకు శ్రమించారు. సామాజిక పోరాట యోధురాలు సావిత్రిబాయి స్ఫూర్తిని కొనసాగించడమే మనం అర్పించే ఘన నివాళి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.**



# నేటి నుంచి డొక్కా సీతమ్మ 'భోజనం'!

- విజయవాడలో లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో గత అయిదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లోకేష్ లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 398 సమీపంలోని పాఠశాలలకు అనుసంధానమై ఉన్నాయి. అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలకు కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమ లుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు. వచ్చే విద్యా సంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారు. మంత్రి లోకేష్ ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దేందుకు చేపట్టిన చర్యలు సత్ఫలితాల నిస్తున్నాయి.

### విద్యాశక్తితో సామర్థ్యం పెంపుదలకు చర్యలు

ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఏపీ మోడల్ స్కూళ్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, హైస్కూలు ప్లస్ స్కూళ్లలో విద్యనభసిస్తున్న రెండు లక్షల మందికి పైగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను ప్రభుత్వం పంపిణీ చేసింది. బోధనా విధానాన్ని మెరుగుపర్చేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ (ఏజీఎంసీ)లను ఏర్పాటుచేశారు. చిత్తూరు జిల్లాలోని 25, గుంటూరు జిల్లాలోని నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఐఐటి మద్రాసు సహకారంతో విద్యాశక్తి పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. దీనిద్వారా మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీషు సబ్జెక్టుల విద్యార్థుల సామర్థ్యం పెంపుదలకు కృషిచేస్తున్నారు.

ఐఐటి మద్రాసులో శిక్షణ పొందిన నిపుణులైన అధ్యాపకులతో ప్రతిరోజూ సాయంత్రం నాలుగు నుంచి అయిదు గంటల వరకు జూమ్ మీటింగ్ ద్వారా విద్యార్థులకు ఆయా




సబ్జెక్టుల్లో మెళుకువలు నేర్పుతున్నారు. క్రమం తప్పకుండా పేరెంట్ - టీచర్స్ సమావేశాలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేస్తున్నారు. రోజువారీగా విద్యార్థుల పనితీరు, హోం వర్క్, గైర్హాజరు వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని తెలియజేస్తున్నారు. మౌలిక వసతులపై కళాశాలల వారీగా స్టార్ రేటింగ్ ఇచ్చి, మెరుగుదలకు చర్యలు చేపట్టారు.

### వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు

పన్నెండేళ్ల తర్వాత తొలిసారిగా విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ వచ్చే ఏడాది నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. జాతీయ విద్యావిధానం-2020కి అనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరంలో నూతన పాఠ్య ప్రణాళిక అమలుకు రాష్ట్ర-స్థాయి సబ్జెక్ట్ కమిటీ కసరత్తు చేస్తోంది. సైన్స్ సబ్జెక్టులకు ఎన్‌సిఇఆర్‌టి, పోటీ పరీక్షల సిలబస్‌తో సర్దుబాటు చేస్తూ ఇంటర్ రెండో సంవత్సరం సిలబస్ కూడా తగ్గించేలా నూతన పాఠ్యాంశాలు రూపొందిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అసెస్‌మెంట్ ప్రక్రియను మరింత సామర్థ్య ఆధారితంగా మార్చడానికి వీలుగా ఎంసీక్యూలు, చిన్న ప్రశ్నలపై ఎక్కువ దృష్టి ఉంటుంది. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎంసెట్/నీట్ పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందజేస్తారు. ఒకేషనల్ విద్యార్థులకు డ్యూయల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ అమలుకు చర్యలు చేపట్టారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్(ఎన్‌సీవీఈటీ) సహకారంతో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టారు. ఒకేషనల్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచడానికి బోర్డు సర్టిఫికేషన్‌తో పాటు ఎన్ఎస్‌క్యూఎఫ్ సర్టిఫికేషన్ కోసం ప్రమాణాలను రూపొందించారు.

### మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

రాష్ట్రంలో 353 హైస్కూల్ ప్లస్ స్కూళ్లలో నడుస్తున్న కళాశాలల పనితీరును మెరుగుపర్చేందుకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్య పరిధిలోకి తీసుకురానున్నారు. మన బడి - మన భవిష్యత్తు పథకం కింద రాష్ట్రంలో 447 కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 307.76 కోట్ల అంచనాలతో పనులను ప్రతిపాదించగా, ఇందుకోసం ఇప్పటివరకు రూ.169.69 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులతో ప్రభుత్వ కళాశాలల్లో మంచినీటి వసతి, టాయ్ లెట్ల నిర్మాణం, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్ల ఏర్పాటు, ఫర్నీచర్, ప్రధాన మరమ్మతులు, బ్లాక్ బోర్డులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ఏర్పాటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుదలకు వెనుకబడిన విద్యార్థులకు మెంటర్ షిప్ ప్రోగ్రామ్ ను అమలుచేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యత పెంపుదలకు గత ఆరు నెలలుగా మంత్రి లోకేష్ చేపట్టిన నిర్మాణాత్మక చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పూర్తిస్థాయి సంస్కరణల అమలుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది.



## తెలుగు రాష్ట్రాలకు
# బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లు

**న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాలకు ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లను భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నియమించింది. తెలంగాణకు వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే, ఆంధ్రప్రదేశ్ కు కర్ణాటక బీజేపీ నేత పీసీ మోహన్ పేర్లను ప్రకటించింది. ఇక తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డిని తమిళనాడుకు రిటర్నింగ్ అధికారిగా నియమించింది. బీజేపీ నిబంధనల ప్రకారం పార్టీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకుంటారు.



సీసీఎల్ఏ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాజీమంత్రి పీతల సుజాత ఏపీఐఐసీ చైర్మన్ రామరాజుతో కలిసి పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్



ఒడిశా 27వ గవర్నర్‌గా డాక్టర్ హరిబాబు కంభంపాటి ఈ రోజు భువనేశ్వర్‌లోని రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు.



ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 04, జనవరి 2025

## బాబు పాలన భేష్

- దుర్గమ్మను దర్శించుకున్న తెలంగాణ బీజేపీ ఎంపి డికె అరుణ



**విజయవాడ:** సీఎంగా చంద్రబాబు ఏపీని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని తెలంగాణ బీజేపీ ఎంపీ డీకే అరుణ కొనియాడారు. విజయవాడ పశ్చిమ బీజేపీ సుజనా చౌదరి ఎమ్మెల్యే మంచి అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారని చెప్పారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారిని డీకే అరుణ దర్శించుకున్నారు. తెలుగు వారు రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ, అందరికీ మంచి జరగాలని కోరుకున్నానని చెప్పారు. గతం కంటే అమ్మవారి ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు.

ఎన్నికలు అయిన తర్వాత అమ్మవారి దర్శనానికి రావాలనుకున్నామని అయితే, ఆ సమయంలో వరదలు రావడంతో ఇక్కడకు రావడం ఆలస్యమయిందని చెప్పారు. అమ్మవారు విజయానికి ప్రతీక అని, తనకు కూడా మంచి విజయాన్ని అందించారన్నారు. కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనానికి వచ్చామని తెలిపారు.

## త్యాగధనుల పోరాట స్ఫూర్తిని మరువకూడదు

- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్

**అమరావతి, మహానాడు:** దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఎందరో మహనీయులు, త్యాగధనుల పోరాట స్ఫూర్తిని ప్రతి భారతీయుడు మరువరాదని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నసీర్



అహ్మద్ సహకారంతో ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో రూపొందించిన 2025 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను మంత్రి ఫరూక్ వెలగపూడి సచివాలయంలోని తన పేషీ లో శుక్రవారం ఆవిష్కరించారు.

బ్రిటిష్ తెల్ల దొరల పాలనలో ఉన్న భారత్‌ను, తెల్ల దొరల పాలన నుండి విముక్తి చేసేందుకు కుల మతాలకు అతీతంగా, జాతి మత తారతమ్య బేధాలను పక్కనపెట్టి ఎందరో మహనీయులు స్వాతంత్ర్య ఉద్యమాన్ని వివిధ రూపాల్లో చేశారన్నారు. ఇందులో ముస్లిం స్వాతంత్ర సమరయోధులు చేసిన ప్రాణ త్యాగాన్ని మంత్రి గుర్తు చేశారు. స్వాతంత్ర సమరంలో దేశం కోసం పోరాడి అమరులైన వారి ప్రాణ త్యాగాలను మరువరాదని అన్నారు. భావితరాలకు కూడా వారి పోరాటస్ఫూర్తిని తెలియజెప్పేందుకు స్వాతంత్ర ఉద్యమ మహనీయుల చిత్రాలను సందర్భం వచ్చినప్పుడల్లా ప్రజలకు తెలియజేసే చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు.

దేశంకోసం పోరాడి అమరులైన మహనీయులను ఆదర్శంగా తీసుకొని యువత నైతిక విలువలతో, క్రమశిక్షణతో, దేశం పట్ల అంకితభావంతో భారతదేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి ఫరూక్ అన్నారు. ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో క్యాలెండను రూపొందించడం పట్ల మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీని మంత్రి ఫరూక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీం అధ్యక్షులు సలీం పాషా, ఏం హెచ్ పి ఎస్ నాయకులు జాఫర్, షకీల్, అఫ్జల్, గౌరవ సలహాదారు ముఫ్తీ ఫరూక్, తదితరులు పాల్గొన్నారు. ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో ముద్రించిన క్యాలెండర్–2025 పత్రులను 25 వేలకు పైగా దేశ వ్యాప్తంగా అందించనున్నారు.

## ఈ ఏడాది 'తల్లికి వందనం'కు మంగళం

- రాష్ట్రంలోని 87.42 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం
- రూ.13.112 కోట్లు నష్టపోయిన విద్యార్థులు
- అన్నదాత సుఖీభవకు తిలోదకాలు
- 54 లక్షల మంది రైతులకు సున్నం పెట్టిన కూటమి సర్కార్
- 1.80 కోట్ల మంది మహిళల ఆడబిడ్డ నిధి జాడ ఏదీ?
- రూ.260 కోట్లు మత్స్యకార భరోసాకూ ఎగనామం
- ఉద్యోగులకు పీఆర్సీ, ఐఆర్ ల ఊసేలేదు
- నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు.. భృతి అంతకంటే లేదు
- రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

**రాజమహేంద్రవరం:** దేశ రాజకీయాల్లోనే చంద్రబాబు వంటి పచ్చి మోసగాడు మరొకరు కనిపించరు అని మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ విమర్శించారు. రాజమహేంద్రవరంలోని ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ నమ్మక ద్రోహం, మోసాలతోనే రాజకీయాల్లోకి వచ్చిన చంద్రబాబు తుది వరకు అదే పంథాను కొనసాగిస్తున్నాడని మండిపడ్డారు.

తాజాగా జరిగిన కేబినెట్ లో అయినా సూపర్ సిక్స్ అమలుపై కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశించినా, మళ్లీ ప్రజలకు మొండిచేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 12 కేబినెట్ సమావేశాలు జరిగాయి. ప్రభుత్వపరంగా అనేక నిర్ణయాలు తీసుకున్నారు.

వాటిల్లో సూపర్ సిక్స్ కు సంబంధించినవి లేవు. తాజాగా గురువారం కూడా కేబినెట్ సమావేశం జరిగింది. ఇందులో అయినా కూటమి పార్టీలు ఇచ్చిన హామీలపై ఏదో ఒక మంచి నిర్ణయం తీసుకుంటారని ప్రజలు ఎదురు చూశారు. మళ్ళీ, మళ్ళీ మోసం చేయడమే అలవాటుగా చేసుకున్న చంద్రబాబు ఇప్పుడు కూడా ప్రజలను నిరాశలోనే ముంచేశాడు.

అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ అమలుపై అసెంబ్లీ సాక్షిగా వాటిని అమలు చేయాలంటే నాకు భయం వేస్తోందంటూ చంద్రబాబు చెప్పారు. ఎన్నికల సమయంలో ఈ రాష్ట్రానికి ఉన్న ఆదాయం ఎంత, బాధ్యతాయుతమైన రాజకీయ పార్టీగా ఇచ్చే హామీలు సాధ్యమవుతాయా లేదా అనే విషయం ఇంత అనుభవం ఉన్నా చంద్రబాబుకు తెలియదా?

జగన్ సంక్షేమం వల్ల ఈ రాష్ట్రం అప్పుల పాలైందని, శ్రీలంకగా మారిందంటూ విమర్శించారు. జగన్ అప్పులు చేస్తే తప్పు అని అన్న చంద్రబాబు ఈ ఆరు నెలల్లోనే 1.19 లక్షల కోట్ల అప్పులు చేశారు. కానీ ప్రజలకు ఒక్క రూపాయి కూడా తన హామీల మేరకు ఖర్చు చేయలేదు. ఇది ఒప్పు అని ఎలా సమర్థించుకుంటారో చంద్రబాబు చెప్పాలి.

సూపర్ సిక్స్ హామీలకు కూటమి సర్కార్ ఎగనామం పెడుతోంది. నిన్న కేబినెట్ లో మీరు తీసుకున్న నిర్ణయాలు చూస్తే ఇదే నిజం అని అర్థమవుతోంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డకు నిధి, ఉద్యోగులకు పీఆర్సీ, నిరుద్యోగభృతి ఇలా కూటమి పార్టీలు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా ఈ ఏడాది అమలు చేయడం లేదనే అంశాన్ని మీ కేబినెట్ సమావేశం వల్ల తేటతెల్లమయ్యింది.

సీఎం చంద్రబాబు ఈ ఏడాది తల్లికి వందనం పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల 87.42 లక్షల మంది



విద్యార్థులు ఒక్క ఏడాదికే రూ. 13,112 కోట్ల మేర నష్టపోయారు. 54 లక్షల మంది రైతన్నలకు ఏటా రూ.20 వేల చొప్పున పెట్టబడి సాయం అందకపోవడంతో రూ.10,000 కోట్ల మేర నష్టపోయారు. గత ఏడాది కేంద్రప్రభుత్వం ఇచ్చిన రూ.10,000 సాయంను కూడా రైతులకు అందించలేదు. ఈ బడ్జెట్ లో అన్నదాత సుఖీభవ కోసం కూటమి ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ. వెయ్యి కోట్లు మాత్రమే. కోటి మందికి పైగా నిరుద్యోగులకు భృతి ఇస్తామని అన్నారు. 1.80 కోట్ల మంది ఆడబిడ్డలకు ఇస్తామన్న ఆడబిడ్డ నిధి ఇవ్వలేదు. ఇవ్వన్నీ మోసం కాదా?

ఎంతమంది స్కూలుకు వెళ్ళే పిల్లలు ఉంటే, ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇస్తామన్న చంద్రబాబు హామీ ఏమయ్యింది. రైతులు అప్పుల పాలు కాకూడదని పెట్టుబడి సాయంను అందించి జగన్ గారు దేశానికే ఆదర్శమయ్యారు. రైతుభరోసాను అమలు చేశారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ప్రకటించింది. కానీ అమలు మాత్రం పట్టించుకోవడం లేదు. రైతుకు విత్తనం నుంచి విక్రయం వరకు ఆర్బీకేల ద్వారా జగన్ గారి ప్రభుత్వం అండగా నిలిచింది.

రాష్ట్రంలో 19–59 సంవత్సరాల లోపు మహిళలకు ఏడాదికి రూ.18వేలు ఇస్తామనని హామీ ఇచ్చి, దారుణంగా మోసం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.80 కోట్ల మంది మహిళలు ఆడబిడ్డ నిధి కోసం ఎదురుచూస్తున్నారు. కనీసం ఈ కేబినెట్ లో అయినా దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడం దారుణం. ఉచిత గ్యాస్ కింద ఏడాదికి మూడు సిలెండర్లు ఇస్తామని చెప్పి కేవలం ఒక సిలెండర్ తోనే మాయ చేస్తున్నారు.

రాష్ట్రంలో 1.54 కోట్ల కుటుంబాలకు ఏటా మూడు గ్యాస్ సిలెండర్లు ఇవ్వాలంటే రూ.4వేల కోట్లు అవసరం. కానీ ఈఏడాది బడ్జెట్ లో కేవలం రూ.895 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటదాయించింది.

గత ఏడాది వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇవ్వాల్సిన ఆర్థికసాయానికి చంద్రబాబు సర్కారు ఎగనామం పెట్టింది. దీంతో 1.30 లక్షల మత్స్యకారులు ఇప్పటికే రూ.260 కోట్లు నష్టపోయారు. ఇప్పుడు ఏప్రిల్ నెలలో సాయం అందించడంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు చెబుతున్నారు. అయితే పథకం అమలు పై ఖచ్చితమైన ప్రతిపాదనలు, నిర్ణయాలు మాత్రం జరగలేదు. విధివిధానాలను ఖరారు చేయలేదు.







## కోళ్ళ కోసం రూ. 20 లక్షల జొన్నలు కొన్నారు.. డబ్బులు అడిగితే చంపుతామంటున్నారు!

- గ్రీవెన్స్‌లో బండారు రవికుమార్ పై ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు

**మంగళగిరి, మహానాడు:** వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారుల నుండి శుక్రవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి ఫరూఖ్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ చైర్మన్ శావల దేవదత్, వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివారెడ్డిలు అర్జీలు స్వీకరించి వారి సమస్యలపై నేరుగా అధికార్లతో ఫోన్లలో మాట్లాడి పరిష్కరించేదుకు కృషి చేశారు.

- నరసరావుపేటలో నివాసం ఉంటున్న ఐనంపూడి వెంకట శ్రీధర్ విజ్ఞప్తి చేస్తూ.. తెనాలికి చెందిన బండారు రవి కుమార్ అనే వ్యక్తి తనకు కోళ్ల ఫారాలు ఉన్నాయని చెప్పి తన వద్దకు వచ్చి రూ. 20 లక్షల విలువైన 2 లారీల తెల్లజొన్నలు, 2 లారీల మొక్క జొన్నలు కొనుక్కువెళ్లి డబ్బులు అడుగుతుంటే చంపుతానని బెదిరిస్తున్నారని.. అతనిపై చర్యలు తీసుకొని తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని నేతలుకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన గంగసాని అప్పిరెడ్డి గ్రీవెన్స్ లో నేతలకు విజ్ఞప్తి చేస్తూ వారసత్వంగా తాతల నుండి వచ్చిన తమ భూమిని ముప్పాళ్ల అరుంధతి అనే మహిళ ఆక్రమించుకొని తమపైనే దౌర్జన్యం చేస్తున్నారని అధికారులు విచారించి తమ భూమిని కబ్జా నుండి విడిపించాలని వేడుకున్నారు.
- గుంటూరు జిల్లా, పట్టాభిపురం మండలం రవీంద్రనగర్ కు చెందిన పమిడిముక్కల నాగభూషణం విజ్ఞప్తి చేస్తూ.. పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం నెమలిపురిలో ఉన్న తమభూమిని ఆక్రమణ దారులు కబ్జా చేశారని దయ చేసి అధికారులు తమ భూమిని సర్వే చేసి కబ్జా నుండి భూమిని విడిపించాలని వేడుకున్నారు.
- నంద్యాల జిల్లా, గడివేముల మండలానికి చెందిన ఎస్. అబేదాజా విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త మరణించడంతో తాను మరొక గ్రామానికి వెళ్లగా తమ భూమిని ఎస్సీలు కబ్జా చేశారని కబ్జా నుండి భూమిని విడిపించి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.







- అనంతపురం జిల్లా, అనంతపురం టౌన్ కు చెందిన మాగిశెట్టి పద్మావతి విజ్ఞప్తి చేస్తూ.. బద్వేలు మున్సిపాలిటీ గుంతపల్లె గ్రామంలో రాఘవరెడ్డి కవిత వద్ద తాము 2021 లో ఫ్లాట్ కొనగా అదే ఫ్లాట్ ను ఆమె 2022 లో మరొకరికి అమ్మి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిందని.. దానిపై ఆమెను ప్రశ్నిస్తే తాము కట్టిన డబ్బులు తిరిగి చెల్లిస్తామని చెప్పి డబ్బులు ఇవ్వకుండా తమను మోసం చేసిందని.. ఆమెపై చర్యలు తీసుకొని డబుల్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.
- తిరుపతి జిల్లా, తిరుపతి మండలం పెరుమాళ్ల గ్రామానికి చెందిన విజయ భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ మాజీ సర్పంచ్ గుణశేఖర్ రెడ్డి తన స్థలాన్ని కబ్జా చేసి తనను ఇబ్బంది పెడుతున్నారని.. దయ చేసి తమ స్థలాన్ని కబ్జా నుండి విడిపించాలని వేడుకున్నారు.
- గుంటూరు జిల్లా, మేడికొండూరుకు చెందిన చెరుకూరి ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. గత టీడీపీ ప్రభుత్వంలో తనకు పింఛన్ వచ్చేదని.. వైసీపీ వచ్చాక తనకు వస్తున్న పింఛన్ తొలగించారని... దయ చేసి తొలగించిన పింఛన్ ను పునరుద్ధరించాలని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- ఏపీ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థలో పనిచేయుచున్న రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి గత ప్రభుత్వం ఆపిన జీతంతో పాటు పెండింగ్ లో ఉన్న మొత్తం జీతం ఇచ్చి తమ సమస్యను పరిష్కరించాలని వారు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి వేడుకున్నారు.



సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జూబ్లిహిల్స్ నివాసంలో ఆ మహనీయురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి,అనిరుధ్ రెడ్డి తదితరులు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, జనవరి 2025



# 8న మోడి విశాఖ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు : సిఎస్

**అమరావతి,3 జనవరి:**

ఈనెల 8వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విశాఖపట్నం పర్యటన విజయవంతానికి విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు.ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వీడియో సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ .. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేశామని అందుకనుగుణంగా ఆయా శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఏచిన్న పొరపాటుకు ఆస్కారం లేని రీతిలో కట్టుదుట్టమైన పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని విశాఖపట్నం జిల్లా కలక్టర్,పోలీస్ కమీషనర్ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ప్రధాని పర్యటనకు సంబంధించి ఇంకా మినిట్ టు మినిట్ కార్యక్రమం ఖరారై రావాల్సి ఉందని ఈలోగా వివిధ శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు.

ఈనెల 8వ తేదీ సాయంత్రం ప్రధాన మంత్రి విశాఖపట్నం చేరుకుని సంపత్ వినాయక గుడి నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసే సభా వేదిక వరకూ రోడ్డు షో నిర్వహించనున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేర్కొన్నారు.

ప్రధాని పర్యటనలో భాగంగా రోడ్డు షోలో పాల్గొనేందుకు పెద్దఎత్తున వచ్చే ప్రజలు, ప్రజా ప్రతినిధులు రానున్నందున వారి వాహనాల పార్కింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.సాయంత్రం వేళలో ప్రధాని పర్యటన ఉండనున్న నేపథ్యంలో రోడ్డు షో,సభా వేదిక,వివిధ పార్కింగ్ స్థలాల్లో తగిన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులను సిఎస్ ఆదేశించారు.

అదే విధంగా సభా వేదిక,పార్కింగ్ ప్రాంతాల్లో తాగునీరు,తాత్కాలిక మరుగుదొడ్లు,ఇతర సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ప్రధాని పర్యటనకు విశాఖపట్నం సహా పరిసర అనకాపల్లి,విజయనగరం,శ్రీకాకుళం



తదితర జిల్లాల నుండి ప్రజలను బస్సులు,ఇతర వాహనాల్లో తరలించనున్నందున వారిని సురక్షితంగా తీసుకువచ్చి తిరిగి వారి గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలక్టర్లను ఆదేశించారు.

సమావేశానికి వచ్చేవారికి తాగునీరు, అల్పాహారం, భోజన వసతి వంటి ఏర్పాట్లలో ఎటువంటి విమర్శలకు తావీయకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విశాఖ జిల్లా కలక్టర్ సహా పరిసర జిల్లాల కలక్టర్లను ఆదేశించారు. వాహనాల ట్రాఫిక్,పార్కింగ్ వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని డిజిపి,విశాఖ పోలీస్ కమీషనర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

అంతకు ముందు ఈసమావేశంలో జిఏడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి విశాఖపట్నం జిల్లా కలక్టర్,పోలీస్ కమీషనర్ సహా వివిధ శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఇందుకు సంబంధించి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

విశాఖపట్నం జిల్లా కలక్టర్ హరీంద్ర ప్రసాద్ వర్చువల్ గా పాల్గొని మట్లాడుతూ.. ప్రధాని పర్యటనకు విశాఖనగరంలో లక్షా 20వేల మందిని,విశాఖ గ్రామీణ ప్రాంత మండలాల నుండి 10వేల మందిని,అనకాపల్లి జిల్లా నుండి 40 వేల మందిని తీసుకువచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు. విశాఖ పోలీస్ కమీషనర్ ఎస్.బాగ్చి వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ నగరంలో 22 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

ఈ సమావేశానికి డిజిపి ద్వారకా తిరుమల రావు,సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే,అనకాపల్లి,విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలక్టర్లు విజయకృష్ణణ్,డా.బిఆర్ అంబేద్కర్,స్వప్నిల్ దినకర్,ఎస్పిలు,ఇతర అధికాకరులు పాల్గొన్నారు.పిహెచ్ది రామకృష్ణ,హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

8వతేదీన విశాఖలో ప్రధాని చే పలు ప్రాజెక్టులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలు.

విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి శంకుస్థాపన చేయనున్నారు.అదే విధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం పూడిమడకలో ఎన్.టి.పి.సి.ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు.ఈ ప్రాజక్టు కింద ఆకంపెనీ రూ.65,370 కోట్ల పెట్టుబడులను మూడు దశల్లో పెట్టనుంది.కృష్ణపట్నం ఇండస్ట్రీయల్ హబ్ ను కూడా ప్రధాన మంత్రి వర్చువల్ గా ప్రారంభించనున్నారు.

రూ.1518 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును తొలి దశలో 2,500 ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి.అదే విధంగా నక్కపల్లిలో 2001.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.1876.66 కోట్లతో ఏర్పాటు చేసే బల్కు డ్రగ్ పార్కును వర్చువల్ గా శంఖుస్థాపన చేయనున్నారు.ఈ పార్కులో రూ.11,542 కోట్ల మేర పెట్టుబడులు రావడం ద్వారా 54 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

# ఒకటి కాదు రెండు కాదు..10 ప్రయోగాలకు ఇస్రో శ్రీకారం

## - తగ్గేదేలే అంటోన్న ఇస్రో

**(వాసు)**

2025లోనూ అస్సల్ తగ్గేదేలే అంటోంది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO). 2024 ఇచ్చిన జోష్‌తో 2025లోనూ మరిన్ని కీలక ప్రయోగాలకు శ్రీకారం చుట్టబోతోంది. ఒకటి రెండు కాదు ఏకంగా పది ప్రయోగాలకు గ్రౌండ్ వర్క్ చేస్తోంది ఇస్రో. ఈ ఏడాది ఇస్రో నాలుగు PSLV, మరో నాలుగు GSLV, మూడు GSLV మార్క్ 3 ప్రయోగాలు చేపట్టబోంది ఇస్రో. దీంతో 2025లో కూడా అస్సల్ తగ్గేదేలే అంటున్నారు భారత శాస్త్రవేత్తలు.

2025 లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరింత దూకుడుగా ప్రయోగాలు చేపట్టబోతోంది. ఇప్పటికే చంద్రయాన్, ఆదిత్య ఎల్-1 మిషన్‌తో ఇస్రో ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. అగ్రరాజ్యాల సరసన తలెత్తుకుని నిలబడేలా స్థాయికి వెళ్లింది. సొంత ఉపగ్రహాలనే కాదు విదేశీ షాటిలైట్స్‌నూ నింగిలోకి పంపి కమర్షియల్‌గానూ సూపర్ సక్సెస్ అయ్యింది ఇస్రో. అలాగే 2025లో కూడా ప్రపంచం మొత్తం నివ్వెర పోయేలా.. అంతా ఇస్రో వైపు చూసేలా ప్రయోగాలు చేస్తామంటున్నారు శాస్త్రవేత్తలు.

ఈ ఏడాది ఇస్రో నాలుగు PSLV, మరో నాలుగు GSLV, మూడు GSLV మార్క్ 3 ప్రయోగాలు




చేపట్టబోంది ఇస్రో. ఇందులో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాతో కలిసి ఇస్రో NISAR ప్రయోగం చేపట్టబోతోంది. ఇప్పటికే దీని బడ్జెట్ 12వేల 505 కోట్లుగా ప్రకటించారు. ఫిబ్రవరి లేదా మార్చిలో ఈ ప్రయోగం ఉండే ఛాన్స్ ఉంది. ఈ నాసా ఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్ తక్కువ భూకక్ష్యలో తిరుగుతూ భూమిని 12 రోజుల్లో చుట్టేయగలదు.

ఇది భూమికి సంబంధించిన విలువైన సమాచారాన్ని అందిస్తుంది. భూమిపై ఉన్న సముద్రాల్లో వచ్చే మార్పులు, భూకంపాలు, సునామీలు వంటి ప్రకృతి విపత్తులను వెంటనే పసిగట్టి సమాచారం ఇస్తుంది. అవసరమైతే షాటిలైట్ చిత్రాలను పంగలదు. దీంతో ఈ ప్రయోగాన్ని ఇటు ఇస్రో అటు నాసా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

ఇక గత దశాబ్దంగా ఇస్రో నాలుగు వందల మిలియన్ డాలర్ల ఆదాయాన్ని కమర్షియల్ షాటిలైట్ వెహికిల్స్‌ను లాంచ్ చేయడం ద్వారా సంపాదించింది. అమెరికాకు కూడా 172 మిలియన్ డాలర్ల రెవెన్యూ తెచ్చిపెట్టింది. ఇప్పుడు జీఎస్ఎల్వీ, పీఎస్ఎల్వీ, ఎస్-ఎస్ఎల్వీ ప్రయోగాలతో సత్తా చాటనుంది. ఎన్‌వీఎస్ 2 నేవిగేషన్ శాటిలైట్, ఎల్‌వీయమ్ 3 అండ్ ఎమ్5 మిషన్‌ను కూడా షెడ్యూల్ చేసింది. దీంతో 2025లో కూడా అస్సల్ తగ్గేదేలే అంటున్నారు శాస్త్రవేత్తలు.

## ఆల్ జజీరాను నిషేధించిన పాలస్తీనా

తమ దేశంలోనే అంతర్భాగ విషయాల్లో జోక్యం చేసుకుంటూ సమగ్రతకు భంగం కలిగించే రీతిలో ఖతర్ వార్తా సంస్థ ఆల్ జజీరా వ్యవహరిస్తుందని పాలస్తీనా పేర్కొంటూ ఆ వార్త సంస్థను తమ దేశంలో నిషేధించినట్టు స్పష్టం చేసింది. అల్ జజీరా వార్తా సంస్థను నిషేధించడంపై హమాస్ స్పందించింది.



ఆల్ జజీరాపై నిషేధాన్ని తొలగించాలని పాలస్తీనాను కోరింది. అయితే పాలస్తీనా మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఆల్ జజ్జిరాను కు అనుమతి ఇచ్చేదే లేదని తమ దేశంలో ఆ ప్రసారాలు నిలిపివేసినట్లు పేర్కొంది..

## నెరవేరనున్న జమ్మూకశ్మీర్
# ప్రజల చిరకాల స్వప్నం

వైష్ణోదేవి ఆలయ పర్వత పాదాల కింద 3.2 కిలోమీటర్ల పొడవైన T-133సొరంగంలో నూతన రైల్వే ట్రాక్ నిర్మాణం పూర్తయింది.
ఉధంపూర్- శ్రీనగర్-బారాముల్లా రైల్వేలైనులో ఇదే చిట్టచివరి ట్రాక్.



దీనివల్ల ఇకపై దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి ఢిల్లీ మీదుగా నేరుగా కశ్మీర్ కు చేరడం వీలవుతుంది. జనవరి 26న వందేభారత్ రైలు దీనిపై పరుగులు తీస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఢిల్లీ నుంచి నేరుగా కశ్మీర్ కు చేరే తొలి రైలు అదే అవుతుంది.



ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పౌరసరఫరాల కమిషనర్ వీర పాండియన్ ఐఏఎస్ మరియు ఏం.డి మనజీర్ జిలానీ ఐఏఎస్



రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరాగం శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

# కాపులూరు రైతుల సమస్య పరిష్కారం

- సాగరమాల ప్రాజెక్టులో భాగంగా హైవే నిర్మాణ పనులు
- పంట పూర్తి కాకుండానే పొలాల్లోకి ప్రొక్లెయిన్‌తో రావడం పట్ల రైతుల అభ్యంతరం
- మంత్రి లోకేష్ ఆదేశాలతో పంట పూర్తయ్యే వరకు సమయమిచ్చిన అధికారులు

**అమరావతి, మహానాడు:** ఆరుగాలం శ్రమించి పంట పండించే రైతన్నకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. తిరుపతి జిల్లా నాయుడు పేట మండలం కాపులూరు గ్రామ రైతులు ఎదుర్కొం టున్న సమస్యను పరిష్కరించారు. సాగరమాల ప్రాజెక్టులో భాగంగా కాపులూరులో హైవే నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రాజెక్టు కింద పలువురి రైతుల భూములను అధికారులు సేకరించారు. అయితే, తమ








పొలాల్లో వరి పంట వేశామని, మరో 20 రోజుల్లో కోతకు వస్తుందని, పంట చేతికి అందేవరకు సమయ మివ్వాలని అధికారులను రైతులు విజ్ఞప్తి చేశారు.

ప్రొక్లెయిన్ తో తమ పొలాల్లోని పంటను ధ్వంసం చేసేందుకు యత్నించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించారు. పంటను ధ్వంసం చేయడం ఆమోదయోగ్యం కాదని, పంట పూర్తయ్యే వరకు రైతులకు సమయమివ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీంతో ఫిబ్రవరి అయిదోతేదీ వరకు అధికారులు సమయమిచ్చారు. సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 04, జనవరి 2025

## దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

- జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే
- రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం: దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు.

వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు.

రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు.

మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు.

మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు.

భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు.

ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.

## రైస్ మిల్లర్లతో రేవంత్ సర్కారు కుమ్మక్కు

- తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయం
- చివరి గింజవరకు కొనుగోలు చేసేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధం
- జనవరి రెండో వారంలో రైతుల పక్షాన కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు, తర్వాత అనేక రకాల హామీలిచ్చింది.కాంగ్రెస్ పార్టీ హామీలకే పరిమితమైంది తప్ప.. ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. శాసనసభ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి అనేక హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏ హామీని అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంది.

తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. డిసెంబరు 7న ప్రమాణ స్వీకారం అన్నరు.. 9వ తేదీన రుణమాఫీ ఫైలుపై సంతకం పెడతామన్నరు. అరకొర రుణమాఫీ మాత్రమే చేశారు. కాంగ్రెస్ ది ప్రజాప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీది చేతల ప్రభుత్వం కాదు.. ఇది మాటల, కోతల ప్రభుత్వం మాత్రమే. రైతు భరోసా పేరిట అనేక రకాల కొర్రీలు పెట్టే ప్రయత్నం చేస్తున్నరు.

కౌలు రైతులు, రైతు కూలీలను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలో ఏయే పంటలు సాగు చేస్తున్నారు.. ఏ గ్రామంలో రైతులు ఎంత సాగు చేస్తున్నారు.? ఎంతమంది రైతుకూలీలు ఉన్నారనే అన్ని రకాల వివరాలు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ దరఖాస్తుల పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నది. రైతులకు మేలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు.

రుణమాఫీకి వాయిదాలతో కోత పెట్టారు. రైతు భరోసాకు కూడా కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నరు. కేంద్రం రైతులను ఆదుకునేలా తీసుకొచ్చిన ఫసల్ బీమా యోజనను అమలు చేయడంలేదు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ రైతులకు అనేక హామీలిచ్చింది. రైతు భరోసా కింద రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నది. ఇంతవరకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యంతో పాటు సుమారు 10 రకాల పంటలపై రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదు.పత్తి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకు, జొన్నలకు రూ. 500 చొప్పున అదనంగా బోనస్ ఇస్తామని చెప్పి, ఇవ్వకుండా మోసం చేసింది.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి పంటకు రూ. 500 బోనస్ ఇస్తమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. కనీసం వరిధాన్యానికి కూడా ఇవ్వడం లేదు. కేవలం సన్నరకం ధాన్యానికే బోనస్ అంటూ సన్నాయినొక్కులు నొక్కింది.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆందోళన చేస్తే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేసి అవమానించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆందోళన చేసిన రైతులపై అక్రమ కేసులు పెట్టి, రైతుల చేతికి సంకెళ్లు వేసి అవమానం చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఆశచూపి వెన్నుపోటు పొడుస్తోంది.

ప్రధానమంత్రి పంటల బీమా పథకం (పీఎంఎఫ్‌బీవై)ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత 13 నెలలుగా నీరుగారుస్తోంది. గతేడాది నవంబరు 30వ తేదీన పాలమూరులో రైతుపండుగ పేరుతో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 4వ విడతలో రైతు రుణ మాఫీ నిధులు విడుదల చేస్తున్నట్లు చెక్కును ప్రదర్శించారు. కాని ఆ డబ్బు ఇంతవరకు పూర్తిగా రైతుల ఖాతాల్లో జమకాలేదు.

నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 70–80 శాతం వరకు పంటలపై ఎంఎస్ పీ పెంచింది. చివరి గింజ ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా.. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వైఫల్యం చెందింది రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ఎంఎస్ పీ కంటే తక్కువ ధరలో ధాన్యం అమ్ముకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది.

కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న ఎంఎస్ పీకి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా.. నెలల తరబడి రైతుల ధాన్యం మార్కెట్ యార్డుల్లో పేరుకుపోయేలా, వర్షాలకు తడిసి ముద్దై మొలకెత్తేలా వ్యవహరించి, రైతులకు అన్యాయం చేసింది.ధాన్యం కొనుగోళ్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడదు. కేంద్ర ప్రభుత్వమే పైసలు చెల్లిస్తుంది. ధాన్యం కొనుగోలు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 26 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. అయినా ధాన్యం కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. రైతులు ఎంతధాన్యం పండించినా, చివరి గింజవరకు నరేంద్ర మోదీ ప్రభుత్వం పారదర్శకంగా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉంది. క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు మండీ హమాలీ చార్జెస్, ట్రాన్స్ పోర్టేషన్ ఛార్జీలు, ఐకేపీ సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులకు కమీషన్, గోడౌన్లకు ఛార్జీలు, ప్రభుత్వ అధికారులకు ఛార్జీలు, వడ్ల బస్తాలకు, గన్నీ బ్యాగులకు.. ఇలా ప్రతి నయాపైసా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. మరి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేందుకు నొప్పేంటి..?

జనవరి 1వ తేదీన నరేంద్ర మోదీ ప్రభుత్వం కేబినెట్ లో రైతులకు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంది. అనేక దేశాల మధ్య యుద్ధ వాతావరణం, రాజకీయ సంక్షోభం, ఆర్థిక మాంద్యం కారణంగా ఎరువుల ధరలు పెరిగాయి. అయినప్పటికీ రైతుల మీద భారం పడకుండా పెరిగిన ఎరువుల ధరల భారాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తూ రైతులను ఆదుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం యూరియా మీద కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ మొత్తం ప్రతి బస్తా (యూరియా 45 కేజీలు) కు రూ. 2,236 ఇస్తున్నది. అంటే.. రూ. 2,503 ధర ఉన్న యూరి యాపై రూ. 2,236 మేరకు సబ్సిడీ చెల్లిస్తున్నది. అంటే.. దీనిపై రైతులు చెల్లిస్తున్నది కేవలం రూ. 267 మాత్రమే. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రూ. 33 వేల కోట్ల మేరకు ఎరువుల సబ్సిడీ రైతులకు అందిస్తున్నది.

జనవరి రెండో వారంలో రైతుల పక్షాన రైతుల సమస్యలపై భారతీయ జనతా పార్టీ తరఫున కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్లు, మండల ఆఫీసర్లు, తహశీల్దార్లకు విజ్ఞాపన పత్రాలు ఇచ్చి నిరసన తెలియజేస్తాం.

## తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మంత్రి శ్రీధర్ బాబు

- ఏకగ్రీవంగా ఎన్నిక.. అధికారికంగా ప్రకటించిన పుల్లెల గోపిచంద్
- తెలంగాణను క్రీడలకు హబ్ గా మారుస్తాం: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్:బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపిచంద్ శుక్రవారం అధికారికంగా ప్రకటించారు.

అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన మంత్రి శ్రీధర్ బాబును సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ. ఒక క్రీడాకారుడిగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి.. తెలంగాణను క్రీడలకు హబ్ గా మార్చాలని కంకణం కట్టుకున్నారన్నారు. 'దక్షిణ కొరియాలోని ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన ప్యారిస్ ఒలింపిక్స్ లో 37 పతకాలు సాధించారు. ఈ స్ఫూర్తితోనే తెలంగాణలోనూ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించబోతున్నాం.

అకడమిక్స్, గేమ్స్ ను మిళితం చేస్తూ విద్యార్థి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దుతూ.. ప్రతిభను వెలికితీసేందుకు స్పోర్ట్స్ పాలసీకి రూపకల్పన చేస్తున్నాం. ఈ ప్రక్రియలో విద్యావేత్తలు, ప్రముఖ క్రీడాకారులను భాగస్వామ్యం చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం' అని వివరించారు. 'తెలంగాణలో ప్రతిభకు కొదవ లేదు. క్రీడల్లో సత్తా చాటుతూ గ్రామీణ ప్రాంతాలకే పరిమితమైన క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ అనుబంధ కేంద్రాలు, స్పోర్ట్స్ హబ్స్ ఏర్పాటు చేస్తాం. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ అకడమిక్, స్పోర్ట్స్ కు సంబంధించిన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పేదలు, ధనికుల మధ్య తారతమ్యాలు లేకుండా సమ్మిళిత వృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది' అని వివరించారు.

'కొత్త పాఠశాలలకు అనుమతులిచ్చే ప్రక్రియలో మార్పులు తేబోతున్నానం. పాఠశాల ఆవరణలో మైదానం ఉంటేనే పర్మిషన్ ఇస్తాం. అందరూ కలిస్తేనే క్రీడలను అభివృద్ధి చేయగలం. ప్రభుత్వం తరఫున క్రీడాకారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంద. ఒలంపిక్ సంఘం, ఇతర సంఘాలు, అకాడమీలను కలుపుకుని ముందుకు వెళ్తాం' అని పేర్కొన్నారు.

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు. 'ప్రభుత్వం సహకరిస్తేనే క్రీడలు అభివృద్ధి చెందుతాయి. ఈ విషయంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం. స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ పాలసీ తీసుకురావడం నిజంగా గొప్ప ప్రయత్నం' అని పేర్కొన్నారు.

ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఆలిండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అండర్ – 19 ఇయర్స్)ను గచ్చిబౌలీలోని గోపిచంద్ అకాడమీలో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.

## చదువంటే ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాదు

- వ్యవసాయ రంగం వైపు కూడా యువత రావాలి
- అది పాఠశాల స్థాయి నుంచే బీజం పడాలి
- విద్యా వైజ్ఞానిక సదస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత
- 6మంది విజేతలకు లక్ష రూపాయలు ప్రకటించిన ఎమ్మెల్యే సునీత
- రాప్తాడు మోడల్ స్కూల్ అభివృద్ధికి ఎంపీ అంబికా 5లక్షల నిధులు
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు: చదువంటే కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాదని.. ఇంకా చాలా రంగాల్లో రాణించే అవకాశం ఉంటుం దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రం సమీపంలోని మోడల్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, పరిశోధన శిక్షణా సంస్థ, సమగ్రశిక్ష వారు నిర్వహించిన అనంతపురం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన – 2025లోఆమె పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజేతలుగా నిలిచిన మండలానికి ముగ్గురు చొప్పున ఇక్కడ ప్రదర్శనలు నిర్వహించారు. వీరిలో 6మంది విజేతలకు ప్రకటించారు. ఈ 6మందిలో ఇద్దరు రాష్ట్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుంది. విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను ఎమ్మెల్యే సునీత అధికారులతో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 6మంది విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. ఏదైనా పోటీల్లో పాల్గొంటే మన శక్తి మేర కష్టపడి మన ప్రతిభ చూపాలని.. జయాపజయాలు వస్తుంటాయి పోతుంటాయని.. కానీ పట్టుదల, శ్రమను మాత్రం విస్మరించవద్దన్నారు. ఒకప్పుడు తాను అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చానని.. ఆ రోజు భర్తను కోల్పోయి, పిల్లలు కూడా ఇబ్బందులు పడే పరిస్థితుల్లో కఠినమైన పరిస్థితుల్ని చూశానన్నారు. అప్పుడు కష్టాలు తట్టుకున్నాను కాబట్టే ఈ రోజు నిలబడ్డానన్నారు.

మరోవైపు విద్యార్థులు చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకోవాలని సూచించారు. ఏదో కష్టపడి చదివితే సాఫ్ట్ వేర్





ఇంజనీరో, డాక్టరో కావచ్చన్న అభిప్రాయం చాలా మందిలో ఉందన్నారు. చదువంటే అవి రెండే కాదని.. ఇంకా చాలా రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయం గురించి మనం తినే తిండి గింజలు ఎలా వస్తాయో కూడా యువతకు తెలియకుండా పోతోందన్నారు. అందుకే వ్యవసాయం రంగం గురించి ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వ్యవసాయంలో రాణిస్తే.. ఉన్నత ఉద్యోగాల కంటే ఎక్కువ సంపాదించవచ్చన్నారు.

విద్యా వైజ్ఞానికి సదస్సులో గెలుపొందిన 6మంది విద్యార్థులకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరుపున లక్ష రూపాయలు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. మోడల్ స్కూల్లో నెలకొన్న సమస్యల్ని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కాంపౌండ్ వాల్, సీసీ రోడ్డు, కారిడార్లో కొత్తగా బండలు వేయించడం, ఆట స్థలం చదును చేయించడం, హాస్టల్ రూములు, టాయిలెట్స్ రిపేరి వంటివి ఉన్నాయన్నారు. పాఠశాలకు అవసరమైన నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ గారితోపాటు ఎంపీ అంబికా గారిని కోరగా.. ఆయన వెంటనే ఎంపీ ల్యాడ్స్ నుంచి 5లక్షలు రూపాయలు ప్రకటించారు. ఎంపీకి ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు కలెక్టర్, ఎంపీ గార్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రీ సర్వే చేసి, భూ సమస్యలు పరిష్కరించాలి

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

మంగళగిరి, మహానాడు: రైతులకు ఇబ్బందులు లేకుండా తక్షణమే భూ సమస్యలు పరిష్కరించే విధంగా రీ సర్వే జరపాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. మంగళగిరిలోని సీసీఎల్ఏ రెవెన్యూ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో లక్ష్మి పాల్గొని మాట్లాడారు. నియోజక˘వర్గంలోని భూ సమస్యలపై సంబంధిత రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ కి విన్నవించారు. వెనుకబడిన దర్శి ప్రాంతంలో అనేక భూవివాదాలు ఉన్నాయని పట్టాలి ఇచ్చిన భూములకు



పాస్బుక్కులు ఇవ్వడం లేదని అనేక చుక్కలు భూములు పేరుతో రైతుల ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు 22 ఏలో అనేక భూములు ఉండడంవల్ల రైతులు రిజిస్టర్లు కాక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. అదేవిధంగా ఫారెస్ట్ సమీపంలోని భూములు కూడా రిజిస్టర్లు చేయడం లేదని ఏళ్ల తరబడి కొన్ని భూములు ఫారెస్ట్ ప్రాంతంలో రైతులు సాగు చేసుకుంటున్నప్పటికీ వారికి పాస్ పుస్తకాలు, బ్యాంకులు రుణాలు ఇవ్వక చిన్న, సన్న కారు రైతులు బాధపడుతున్నారన్నారు.

09
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 04, జనవరి 2025

## తాడిపత్రి పతివ్రతలు 'సినిమా'కి రావద్దు..

**- నటి, బీజేపీ నేత మాధవిలత**



నన్ను చంపాలనుకుంటే చంపొచ్చు.. కానీ, మహిళల మాన, ప్రాణాల విషయంలో వెనక్కి తగ్గను..
తెర మీద కనిపించే మహిళలు క్యారెక్టర్ లెస్, గలీజ్ వాళ్లు అని జేసీ ప్రభాకర్ రెడ్డి అంటున్నాడు..
మరి, తాడిపత్రి వాళ్లు పతివ్రతలు కాబట్టి ఎవరూ సినిమా రంగం లోకి రాకండి..

## బీజేపీ నేత మాధవీలత వ్యభిచారి!

**- మంచివాళ్లను పెట్టమంటూ జేసీ వివాదాస్పద వ్యాఖ్యలు**



తాడిపత్రి, మహానాడు: మాధవి లతకు గొప్ప పేరు లేదు.. తను ఒక ప్రాస్టిట్యూట్. ఆమెను భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో ఎందుకు పెట్టుకున్నారో అంటూ తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నేత జేసీ ప్రభాకర్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2024 డిసెంబర్ 31వ రోజు తాడిపత్రి జేసీ పార్క్ లో జేసీ దివాకర్ రెడ్డి పెట్టిన ఓన్లీ ఫర్ లేడీస్ పార్టీకి మహిళలు వెళ్లొద్దని మాధవి లత వీడియో విడుదల చేసిన విదితమే. ఈ నేపథ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేయడంతో జేసీ వివాదంలో చిక్కుకున్నారు.



## జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం

- వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి

హైదరాబాద్: జనవరి 6 న భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని చర్లపల్లి టెర్మినల్‌ను ప్రారంభించుకోనుండడం గర్వకారణం. భాగ్యనగర మణిహారంలో చర్లపల్లి టెర్మినల్ మరొక మణిపూసగా చేరనుంది.

భారత్ అభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో దేశాన్ని పరుగులు పెట్టిస్తున్న నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర రైల్వే శాఖా మంత్రివర్యులు శ్రీ అశ్వినీ వైష్ణవ్ గారి సారథ్యంలో దేశమంతా రైల్వేరంగం అభివృద్ధి చెందుతోంది. భారతదేశానికి స్వాంతంత్ర్యం సిద్ధించిన తర్వాత తెలంగాణలోనే మొట్టమొదటి టెర్మినల్ గా చర్లపల్లి టెర్మినల్ చరిత్రలో నిలిచిపోనుంది.

హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లలో నెలకొన్న ప్రయాణికుల రద్దీని తగ్గించేలా దోహదపడుతూ, ప్రతి రోజు సుమారు 24 ట్రైన్లు చర్లపల్లి టెర్మినల్ కేంద్రంగా రాకపోకలు సాగించనున్నాయి. రాబోయే కాలంలో గూడ్స్ రైళ్ల రాకపోకలకు కేంద్రంగా హైదరాబాద్ పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఈ టెర్మినల్ మరింత దోహదపడనుంది.

కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా రైల్వే ట్రాక్ ల నిర్మాణం, వరల్డ్ క్లాస్ లెవల్ లో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, వందేభారత్ రైళ్లను అందుబాటులోకి తేవడం కేవలం మోదీ గారి ప్రభుత్వానికే సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రానికి నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం గత పదేళ్లుగా రూ. 32 వేల కోట్లు కేటాయించి, 40 రైల్వేస్టేషన్లను, పలు రైల్వేలైన్లను ఆధునీకరించడం, 5 వందే భారత్ ట్రైన్లను కేటాయించడం తెలంగాణ పట్ల బిజెపి కి ఉన్న ప్రత్యేక అభిమానాన్ని చూపిస్తున్నది.

బిజెపి ప్రభుత్వం కేవలం ఒక్క 2024-25 బడ్జెట్ లోనే రూ. 5,336 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన విధంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఏ ఒక్క సంవత్సరం బడ్జెట్ లో ఇన్ని నిధులు కేటాయించడం సాధ్యపడలేదు.

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ను రూ. 720 కోట్లతో, నాంపల్లి రైల్వేస్టేషన్ ను రూ. 350 కోట్లతో ఆధునీకరించడం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సహకరించకపోయినా చర్లపల్లి టెర్మినల్ ను పూర్తిచేసుకుని, జనవరి 06, 2025 న హైదరాబాద్ లో ప్రారంభించుకోనుండడం గర్వకారణం.

## చైనాలో హెల్త్ ఎమర్జెన్సీ

చైనా: మరోసారి చైనా వైరస్‌ల బారిన చిక్కుకుని విలవిలలాడుతుంది. పలు రకాల వైరస్‌ల వ్యాప్తితో చైనా ప్రజలు పెద్ద సంఖ్యలో ఆస్పత్రుల పాలవుతుండటంతో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. చైనాలో మల్టిపుల్ వైరస్‌ల మూకుమ్మడి వ్యాప్తి నేపథ్యంలో ఆ దేశంతో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించారు. కోవిడ్-19తో పాటు ఇన్‌ఫ్లుయెంజా-A, HMPV, మైకోప్లాస్మా న్యూమోనియా వంటి వైరస్‌లు చైనాలో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయి.



వైరస్‌ల బారిన పడిన పేషెంట్లతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. మరోసారి దేశంలో వైరస్ కారక మరణాలు పెద్ద సంఖ్యలో సాగుతున్నాయని తెలుస్తోంది. హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించిన చైనా ప్రభుత్వం వైరస్‌ల వ్యాప్తిని అరికట్టేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. అక్కడి అధికార యంత్రాంగం వైరస్‌ల నివారణ కోసమే అప్రకటిత యుద్ధమే చేస్తున్నారు.

# త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- హోంమంత్రి వంగలపూడి అనిత
- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్యని కలిసిన ఏపీ మంత్రుల బృందం
- పథకం అమలులో లోటుపాట్లు రాకూడదనే అధ్యయనం
- ఆర్థిక లోటున్నా మహిళా సాధికారతకే కూటమి ప్రభుత్వం పెద్దపీట
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలానుసారం కర్ణాటకలో పర్యటన
- బెంగళూరులోని శాంతినగర్ ఆర్టీసీ డిపో, స్మార్ట్ టికెట్ విధానం పరిశీలన
- కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి సమక్షంలో ఉన్నతాధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మహిళా ప్రయాణీకులతో ముచ్చటించి వివరాలు తెలుసుకున్న హోంమంత్రి

బెంగళూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం హామీని త్వరలోనే నెరవేరుస్తామని హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బెంగళూరులో పర్యటిస్తోందని ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధారామయ్య, రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి సహా రవాణా శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైనట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. మహిళలకు ఫ్రీ బస్ స్కీమ్ ను విజయవంతంగా అమలుచేస్తున్న కర్ణాటక సీఎం సిద్ధారామయ్యకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు.

ఏపీ రవాణా శాఖ మంత్రి నేతృత్వంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి



హోంమంత్రి అనిత బెంగళూరులోని శాంతినగర్ బస్ డిపోను పరిశీలించినట్లు చెప్పారు. అనంతరం డిపోలోని కొత్తబస్‌లు ఎక్కి ప్రయాణికులతో హోం మంత్రి ముచ్చటించారు. ఈ పథకం ద్వారా మహిళలకు కలిగిన లబ్ధి గురించి వారినే నేరుగా అడిగి తెలుసుకున్నారు.

అనంతరం హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ..ఆర్థిక లోటున్నా మహిళా సాధికారతకే మఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సూపర్ సిక్స్ హామీలలో కీలకమైన ఈ పథకం అమలులో భవిష్యత్ లో లోటుపాట్లు రాకూడదనే సీఎం ఆదేశాల ప్రకారం అధ్యయనం చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. కర్ణాటక రవాణా శాఖ ఉన్నతాధికారులతో స్మార్ట్ టికెట్ విధానం గురించి చర్చించినట్లు చెప్పారు.

కర్ణాటక ప్రభుత్వం పథకాన్ని అమలుచేస్తోన్న





తీరును అన్ని కోణాలలో నిశితంగా పరిశీలిస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంపై కర్ణాటక రవాణా శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఆ రాష్ట్ర ఉన్నతాధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో సందేహాలను అడిగి తెలుసుకున్నామన్నారు.

ఈ సందర్భంగా జీరో,స్మార్ట్ టికెట్ విధానంపై చాలా వరకూ స్పష్టత వచ్చిందన్నారు. పథకం అమలు తొలిరోజుల్లో మహిళలు ఎదుర్కొన్న సమస్యలు, ఇబ్బందులపై హోంమంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ పథకానికి సంబంధించి సమగ్ర నివేదికను త్వరలోనే సీఎం చంద్రబాబుకు సమర్పించనున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు

# అభివృద్ధిలో అగ్రగామిగా పశ్చిమగోదావరి

- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



పశ్చిమగోదావరి: పశ్చిమగోదావరి జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు అవసరమైన ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని కలెక్టర్, జిల్లా న్యాయమూర్తి చదలవాడ నాగరాణి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు మార్గనిర్దేశకత్వంలో జిల్లా యంత్రాంగం ముందడుగు వేస్తోందన్నారు. నూతన సంవత్సర ఆగమనం నేపథ్యంలో బుధవారం వివిధ సందర్భాలలో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేసేలా జిల్లాలో చేపట్టిన ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ డిజిటలైజేషన్ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ మిషన్ నుండి గుర్తింపును దక్కించుకుందన్నారు. 2023-24సంవత్సరానికి తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి పారిశుధ్యం, పరిశుభ్రత విభాగంలో రాష్ట్ర స్థాయి లో కాయకల్ప అవార్డుల రూపేణా రూ లక్ష ప్రైజ్ మనీతో మొదటి బహుమతి సాధించిందని కలెక్టర్ వివరించారు. రాష్ట్రం మొత్తం 11 అవార్డులు అందుకోగా, పశ్చిమగోదావరి జిల్లా 3 విభాగాలలో 5 అవార్డులను అందుకోవటం గర్వకారణమని నాగరాణి పేర్కొన్నారు.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద రూ.12 లక్షలతో 24 హెక్టార్లలో హైబ్రిడ్ కూరగాయల సాగును ప్రోత్సహించామని, వ్యవసాయం, అనుబంధ రంగ పునరుజ్జీవనం కోసం రెమ్యునరేటివ్ అప్రోచ్‌లు అమలు చేస్తున్నమని తెలిపారు. 84 హెక్టార్లలో రూ.23.34 లక్షలతో ఆయిల్ పామ్ కింద నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ చేపట్టామన్నారు. పశుసంవర్ధక శాఖ పరంగా మంచి పురోగతి సాధించామని, ఐవిఎఫ్ టెక్నాలజీ ద్వారా జిల్లాలో మొదటి దేశీయ ఆడ ఒంగోలు జాతి దూడ జన్మించగా, రైతుల ప్రయోజనం కోసం ఒంగోలు, షాహివాల్, గిర్, పుంగనూరు జాతులకు చెందిన పిండాలు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలోని 1430 పాఠశాలల్లో 67415 మంది తల్లిదండ్రులు, 11653 మంది ప్రజల భాగస్వామ్యంతో మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహించి విద్యో న్నతికి బాటలు వేసామన్నారు. ఉపాధ్యాయుల సహ కారంతో పనితీరు రేటింగ్స్‌లో 2వ ర్యాంక్‌ను, రాష్ట్ర స్థాయిఅభ్యసన ఫలితాలలో 5వ ర్యాంక్‌ను పొందగలి గామన్నారు.

స్వచ్ఛత హి సేవా అవార్డులు - 2024 కింద రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జిల్లా అవార్డు, తణుకు మున్సిపాలిటీ ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు సాధించాయన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 35 సాంఘిక సంక్షేమ హాస్టళు ఉండగా, 8 హాస్టళ్లకు మరమ్మతులు, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచామని, మిగిలిన హాస్టళ్ల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం రూ. 129.38 లక్షలు కేటాయించిందని, పనులు త్వరలో ప్రారంభిస్తామని నాగరాణి వివరించారు.

విద్యార్థుల సౌకర్యార్థం తాడేపల్లిగూడెం నిట్ లో రూ.3.86 కోట్ల అంచనా వ్యయంతో 5 ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో కూడిన 33/11 కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "పల్లె పండుగ" కింద 355 సిసి రోడ్లు మంజూరు కాగా, 305 పనులు పురోగతిలో ఉండగా, 10 పూర్తయ్యాయన్నారు. నరసాపూర్ క్రోచెట్ లేస్ పార్క్ 2030 వరకు చెల్లుబాటు అయ్యే భౌగోళిక గుర్తింపు ట్యాగింగ్‌ను పొందిదన్నారు.

నాబార్డు, ఎపిఎస్ ఎస్ డిసి సహకారంతో నైపుణ్య పెంపుదల శిక్షణలు అందిస్తున్నామని, క్రాఫ్ట్ బేస్డ్ విలేజ్ టూరిజంను అభివృద్ధి చేయడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులలో శాశ్వత పరిష్కారం చూపుతూ పూర్తి స్థాయిలో ప్రజలు సంతృప్తి పరిచేలా వ్యవహరిస్తున్నామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# ఆడబిడ్డ కష్టం విని కరిగిపోయారు.. ఆధారం చూపి ఆసరా అయ్యారు..

- ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఔదార్యం
- జనవాణికి వచ్చి సమస్య చెప్పుకున్న మహిళ
- సొంత నిధులతో షాపు పెట్టించి జీవనోపాధి చూపిన పవన్ కళ్యాణ్
- విజయవాడ న్యూ రాజరాజేశ్వరీపేటలో రైస్ షాపు ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను

విజయవాడ: కష్టంలో ఉన్నామని ఎవరు తలుపు తట్టినా తక్షణం స్పందించి వారి కష్టం తీర్చే నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. చేతిలో అధికారం లేని సమయంలో కూడా ఆయన ఎముకలేని చెయ్యి ఎంతో మందికి సాయం చేసింది. కూటమి భాగస్వామిగా అధికారం చేపట్టిన తర్వాత పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జనం సమస్యలు వినేందుకు జనవాణి విభాగాన్ని ఏర్పాటు చేసి నిత్యం ఎంతో మంది సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు.

ఆ క్రమంలో విజయవాడ న్యూ రాజరాజేశ్వరీపేటకు చెందిన చీకట్ల కరుణ అనే మహిళ తన కష్టం చెప్పుకునేందుకు మంగళగిరి కేంద్ర కార్యాలయం వద్ద జనవాణిని ఆశ్రయించారు. అదే రోజు ప్రజల నుంచి పవన్ కళ్యాణ్ నేరుగా వినతులు స్వీకరించగా కరుణ తన పరిస్థితిని ఆయనకు వివరించారు.

భర్త తాగుడుకు బానిస అయిన కారణంగా కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని, ఏదైనా స్వయం ఉపాధి మార్గం చూపి జీవనాధారం కల్పించాలని కన్నీటిపర్యంతం అవుతూ వేడుకున్నారు. ఆమె కష్టం విని పవన్ కళ్యాణ్ గారు కరిగిపోయారు. ఉన్న చోటే ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ రోజు ఇచ్చిన హామీ నిలబెట్టుకుని ఔదార్యం చాటుకున్నారు.

న్యూ రాజరాజేశ్వరీపేట మెయిన్ రోడ్డులో ఓ షాపు అద్దెకు తీసుకుని, రూ. లక్ష సొంత నిధులతో బియ్యం, కూరగాయల దుకాణం పెట్టించారు.

ఆ మహిళ కష్టం తీర్చి జీవనోపాధి కల్పించారు. శుక్రవారం ఉపముఖ్యమంత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ బియ్యం మరియు కూరగాయల దుకాణాన్ని జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, పార్టీ నాయకులు దాసరి సత్యనారాయణ, గిరికిపాటి శివశంకర్, కొప్పినీడి సూర్యనారాయణమూర్తి తదితరులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ దుకాణం ఏర్పాటు ప్రక్రియ మొత్తం దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ, పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.



### అన్నా అని తలుపుతట్టిన వెంటనే స్పందించారు

అన్నా సమస్య వచ్చింది అని తలుపు తట్టిన వెంటనే స్పందించి తనకు జీవనోపాధి కల్పించిన పవన్ కళ్యాణ్ కి జీవితకాలం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా కరుణ తెలిపారు. జనవాణిలో పవన్ కళ్యాణ్‌కి నేరుగా సమస్య చెప్పుకుంటే ఆయన తక్షణం స్పందించారు. స్థానిక పార్టీ నాయకులను నా వద్దకు పంపి, ఇక్కడ ఉపాధి మార్గాలను పరిశీలించారు. పవన్ కళ్యాణ్ సొంత డబ్బు ఇచ్చి షాపు పెట్టించారు. నా కాళ్ల మీద నేను నిలబడే అవకాశం కల్పించారంటూ ఆనందం వ్యక్తం చేశారు. జనవాణి జనసేన భరోసా అంటూ బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన పవన్ కళ్యాణ్, అధికారం చేపట్టిన నాటి నుంచి పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద అదే జనవాణి పేరిట గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశారు.

నిత్యం ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించి, వాటికి పరిష్కారం చూపుతున్నారు. జనవాణి కార్యక్రమం ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మంది కష్టాలు తీరుస్తోంది. కరుణ లాంటి వారికి ఉపాధి మార్గాలు చూపుతూ ప్రత్యక్షంగా సాయం చేస్తుండగా, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి పరోక్షంగా భరోసా కల్పిస్తుందని ఉదయభాను తెలిపారు

10
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, జనవరి 2025

# గృహ లబ్ధిదారుల ఎంపికలో కొన్ని మినహాయింపులు ఇవ్వండి

- **కేంద్రాన్ని కోరిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

**అమరావతి:** రాష్ట్రంలోని నిరుపేదలు అందరికీ వచ్చే ఐదేళ్లలో శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నా రని, ఆ లక్ష్య సాధనకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికలో కొన్ని మినహాయింపులు ఇవ్వాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి కేంద్రాన్ని కోరారు.

కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకాలను మరింత మెరుగ్గా అమలు పర్చేందుకు అవసరమైన సూచనలు, సలహాలను అన్ని రాష్ట్రాలకు చెందిన సంబందిత మంత్రులు, ఉన్నతా ధికారుల నుండి పొందేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ డిల్లీ నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.

రాష్ట్ర సచివాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్-2.0 పథకం లబ్ధిదారులను గుర్తించే విషయంలో కేంద్రం పది పారామీటర్లను తెలియ జేస్తూ, వాటి పరిధిలోకి వచ్చిన వారిని ఆటోమేటిగ్ గా అనర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు. అయితే వాటిలో మూడు పారామీటర్లు ప్రస్తుత సామాజిక పరిస్థితులకు విరుద్ధంగా ఉన్నాయని, వాటి నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

మూడు నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్నవారు, మూడు నాలుగు చక్రాల వాహనాల వ్యవసాయ యంత్ర పరికరాలు కలిగి ఉన్నవారు మరియు రూ.50 వేలు, అంతకు పైబడిన క్రెడిట్ లిమిట్ కలిగిన కిసాన్ క్రెడిట్ కార్డులు కలిగిన వారు గృహ లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు అనర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు. అయితే ఎంతో మంది నిరుపేదలకు పలు ఆర్థిక సంస్థలు అందజేసే ఋణ సహాయంతో ఆటోలు, టాక్సీలను పొంది, వాటినే జీవనాధారంగా తమ జీవితాన్ని కొనిసాగిస్తున్నారన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేద రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడం జరుగుచున్నదని మరియు నేటి రోజుల్లో ప్రతి కూలీ ఎంతో కష్టపడి రోజుకు రూ.600/- నుండి రూ.1,000/-ల వరకూ కూలీ సొమ్మును సంపాదించుకుంటున్న నేపథ్యంలో రూ.50 వేల క్రెడిట్ లిమిట్ కారణంగా అనర్హులుగా ప్రకటించడం సరికాదని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ మూడు పాయింట్లపై మిన హాయింపు ఇవ్వాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిని ఆయన కోరారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్-2.0 పథకం క్రింద 2014 లో ప్రకటించిన యూనిట్ కాస్టు రూ.1.20 లక్షలనే ఇప్పటికీ కొనసాగించడం జరుగుచున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిర్ణీత యూనిట్ కాస్టుతో గృహ నిర్మా



ణాలు ఎంతో కష్టమని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఈ యూనిట్ కాస్టును పెంచాలని ఆయన కోరారు. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల మందికి లబ్ధిచేకూర్చే విధంగా 11 వేల లే అవుట్లను నిర్మించడం జరుగుచున్నదని, ఆ లే అవుట్లలో రోడ్లు, త్రాగు నీరు తదితర మౌలిక వసతుల కల్పనకు అదనంగా నిధులను కేంద్రం మంజూరు చేయాలని ఆయన కోరారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్- 2.0 పథకం క్రింద 2024-25 నుండి 2028-29 మధ్యకాలంలో దాదాపు 2.00 కోట్లకు పైబడి గృహాలను రాష్ట్రంలో నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెల్పిందని, అందుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుండి అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఇంజనీరింగ్ సహాయకులుగా ఇప్పటికే 14,298 మంది సర్వేయర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని, 13,101 మంది సర్వేయర్ల ఇ-కెవైసి సర్వేను కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 1.0 పథకం క్రింద 2.46 లక్షల గృహాలు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం క్రింద 21 లక్షల గృహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగిందని, వాటిలో చాలా వరకూ పూర్తి చేయడం జరిగిందన్నారు.

గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతబాబు, గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి.రాజబాబు, సి.ఇ. పద్మనాభయ్య, ఎస్.ఇ. జయరామాచారి గృహ నిర్మాణ శాఖ కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్‌కు భూ సేకరణ

# త్వరగా పూర్తి చేయాలి

- **రైతులకు మెరుగైన పరిహారం అందేలా చూడాలి...**
- **పంట పొలాలకు సులువుగా చేరేలా ఎన్‌హెచ్‌ల్లో అండర్‌పాస్‌లు నిర్మించాలి**
- **ఆర్ అండ్ బీ, అటవీ శాఖ సమన్వయంతో ముందుకు సాగాలి..**
- **మూడేళ్లలో హ్యామ్‌లో రహదారుల నిర్మాణం పూర్తి...**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్:** ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి భూ సేకరణను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతులకు పరిహారం నిర్ణయించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆర్బిట్రేటర్లుగా ఉన్న జిల్లా కలెక్టర్లు వీలైనంత ఎక్కువ మొత్తంలో రైతులకు పరిహారం అందేలా చూడాలన్నారు.

ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారుల భూ సేకరణ, పరిహారం, హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో రహదారుల నిర్మాణం, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణ సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులతోనూ చర్చించాలని, తరచూ రైతులతో సమావేశమై.. ఆయా రహదారుల నిర్మాణాలతో కలిగే ప్రయోజనాలను వివరించడం ద్వారా భూ సేకరణను వేగవంతం చేయొచ్చని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ఆర్ఆర్ఆర్ (దక్షిణ)కు ఎన్‌హెచ్‌ఏఐ సూత్రప్రాయ ఆమోదం తెలిపినందున... హెచ్ఎండీఏతో అలైన్‌మెంట్ చేయించాలని సూచించారు. హైదరాబాద్‌ను కలిపే 11 రహదారులకు ఆటంకం లేకుండా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం అన్నారు. రేడియల్ రోడ్లకు సంబంధించి ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండడం, పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉండడంతో పాటు అవుటర్ రింగు రోడ్డు, ఆర్ఆర్ఆర్ అనుసంధానంలో ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు.

రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం మీదుగా సాగే నాగ్‌పూర్-విజయవాడ (ఎన్‌హెచ్-163జీ) రహదారి, ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల రహదారి (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్ 563) రహదారుల నిర్మాణంతో పాటు వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల (ఎల్‌డబ్ల్యూఎఫ్) రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, అటవీ అనుమతుల్లో అడ్డంకుల తొలగింపునకు సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే రహదారుల నిర్మాణంలో అటవీ శాఖ ఎందుకు కొర్రీలు పెడుతోందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (పీసీసీఎఫ్) డోబ్రియల్‌ను సీఎం ప్రశ్నించారు. గతంలో కొన్ని నిబంధనలు పాటించకపోవడంతో సమస్యలు ఉన్నాయని పీసీసీఎఫ్ బదులిచ్చారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామని, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వెంటనే నివేదిక రూపంలో సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఆర్ అండ్ బీ, అటవీ శాఖ నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా ఈ సమస్యల పరిష్కారానికి కేటాయించాలని సీఎం సూచించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారితో పది రోజులకోసారి సమీక్షించి త్వరగా క్లియరెన్స్ వచ్చేలా చూడాలని, ఇక్కడ



కాకపోతే ఆర్ అండ్ బీ, అటవీ శాఖ మంత్రులు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి, అధికారులతో సమావేశమై అనుమతులు సాధించాలని సీఎం సూచించారు.

జాతీయ రహదారుల నిర్మాణంలో అండర్ పాస్‌ల నిర్మాణాన్ని విస్మరిస్తుండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆ సమస్య ఎదురుకాకుండా నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రైతులు కిలోమీటర్ల కొద్ది దూరం వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా చూడాలని సీఎం సూచించారు.

### హ్యామ్ విధానంలో...

రాష్ట్రంలో హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బీ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్లు రహదారులు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రహదారుల నిర్మాణానికి సంబంధించి పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అనే తేడా లేకుండా ఒకే రకమైన నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందుకు సంబంధించి కన్సల్టెన్సీల నియామకం, డీపీఆర్ ల తయారీ... రహదారుల నిర్మాణం విషయంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

మూడేళ్లలో ఈ రహదారుల నిర్మాణం పూర్తికావాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపట్టాలని, కూలిన వంతెలను వెంటనే నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు వెంటనే విడుదల చేసి, కేంద్రం నుంచి రావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్‌ను పొందాలని ఆర్థిక శాఖ అధికారులకు సీఎం సూచించారు.

సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు షానవాజ్ ఖాసీం, మాణిక్ రాజ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం

(మొదటిపేజీ తరువాయి..)

నుంచి నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం అమలవుతుందన్నారు. దీనివల్ల, 1 కోటి 43 లక్షల కుటుంబాల్లోని 4 కోట్ల 30 లక్షల మంది పేదలకు ఉచితంగా రూ.25 లక్షల వరకు వైద్య సాయం అందుతుందని చెప్పారు.

హైబ్రిడ్ విధానంలో బీమా, కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్, రాష్ట్రంలోని ఎన్టీఆర్ వైద్య సేవ అనుసంధానమవుతాయని తెలిపారు. ఫలితంగా, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని అభయం ఇచ్చారు. అమరావతిలో, మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.

హైబ్రిడ్ మోడల్ వల్ల రూ.2.5 లక్షల లోపల ఉచిత వైద్య సేవలు ఉండవని, పేదలకు అందించే వైద్య సేవలను ట్రస్ట్ మోడల్ నుంచి ఇన్సూరెన్స్ మోడల్‌లోకి మారుస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని సత్యకుమార్ యాదవ్ చెప్పారు. రూ.2.5 లక్షల లోపు క్లెయిమ్స్ కోసం బీమా పద్ధతిలోకి మారాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 61 లక్షల కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5 లక్షల వరకకు వైద్య సేవ అందుతుంది కాబట్టి, దానిని అనుసంధానం చేసుకుంటూ, రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వైద్య సేవల ఖర్చును ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించేలా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దీనికోసం బీమా కంపెనీలు, ఆస్పత్రులతో మాట్లాడినట్లు వివరించారు.

### ఉత్తమ వైద్య విధానాల పరిశీలన తర్వాతే నిర్ణయం

దేశంలో దాదాపు 10 రాష్ట్రల్లోని ఉత్తమ వైద్య విధానాలను పరిశీలించిన తర్వాతే హైబ్రిడ్ మోడ్‌లో వైద్య సేవలు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు. హైబ్రిడ్ మోడ్ వల్ల వైద్య సేవలు ఎక్కువ మంది ఉపయోగించుకుంటున్నారని, ఎక్కువ క్లెయిమ్స్ ఉంటున్నాయని WHO కూడా ఆరు రాష్ట్రాల్లో నిర్వహించిన సర్వే ద్వారా వెల్లడించిందని వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీలో కూడా హైబ్రిడ్ మోడ్ తీసుకొచ్చినట్లు తెలిపారు. వైద్య సేవల్లో 90 శాతం క్లెయిమ్స్ రూ.2.5 లక్షల లోపే ఉంటున్నాయని చెప్పిన మంత్రి, రూ.2.5 లక్షల వరకు బీమా సంస్థలు, ఆపై రూ.25 లక్షల వరకు ట్రస్ట్ భరించేలా నిర్ణయించామన్నారు.

ఆరోగ్య బీమా పథకం వీలైనంత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరేలా రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు. 1.43 కోట్ల కుటుంబాలకు ముందుగానే ప్రీమియం చెల్లించి కూటమి ప్రభుత్వం పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వైద్య సేవలు అందించిన తర్వాత ఆసుపత్రులకు బిల్లులు చెల్లించేవాళ్లని, ముందుగానే బీమా ప్రీమియం చెల్లించడం వల్ల నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు పెండింగ్‌లో ఉంటాయన్న భయం కూడా ఉండదన్నారు. ప్రస్తుతం ప్రి-ఆథరైజేషన్ కోసం 24 గంటలు పడుతోందని, దీనిని 6 గంటలకు కుదించేలా బీమా కంపెనీలతో మాట్లాడినట్లు వెల్లడించారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్యానెల్ డాక్టర్లు కూడా ఉంటారు కాబట్టి క్లెయిమ్‌లకు త్వరగా అప్రూవల్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకవేళ, ఏదైనా క్లెయిమ్‌ను తిరస్కరిస్తే అప్పీల్‌కు వెళ్లడానికి కూడా అవకాశం ఉందని సత్యకుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు. చెల్లించిన ప్రీమియం మొత్తం కన్నా క్లెయిమ్ మొత్తం తక్కువగా ఉంటే, మిగిలిన డబ్బును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేలా నిబంధనలు పెడుతున్నట్లు సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

గత ప్రభుత్వ హయాంలో, ఆసుపత్రుల్లో అనేక రకాల మోసాలు జరిగాయన్న మంత్రి, ఈసారి ఆ అవకాశం ఇవ్వకుండా, కృత్రిమ మేథ సాయంతో ఆసుపత్రుల్లో జవాబుదారీతనం పెంచుతాన్నారు. గత ప్రభుత్వంలో, అక్రమాలు చేసిన ఆసుపత్రులకు ఐదేళ్లలో రూ.16 కోట్ల పెనాల్టీలు వేసి కనీసం 1 శాతం రికవరీ కూడా చేయలేదన్న మంత్రి, ప్రస్తుతం రూ.22.70 కోట్ల జరిమానాలు విధించామని, నోటీసులు జారీ చేశామని చెప్పారు.

కూటమి ప్రభుత్వంలో, వైద్య సేవల కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18500 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4 వేల కోట్లు కేటాయించినట్లు సత్యకుమార్ యాదవ్ చెప్పారు. తమకు చిత్తశుద్ధి లేకపోతే ఈ కేటాయింపులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాటలు కోటలు దాటాయి గానీ, చేతలు గడప కూడా దాటలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ కోసం ఐదేళ్లలో ఖర్చు చేసిన మొత్తం రూ.9942 కోట్లు మాత్రమేనని, సగటున సంవత్సరానికి రూ.1,988 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు.

పైగా, ఆరోగ్య శ్రీ కింద రూ.2,225 కోట్లు బకాయిలను వారసత్వంగా వదిలి వెళ్లారని చెప్పారు. ఆ బకాయిల్లో కూటమి ప్రభుత్వం రూ.1350 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 38 లక్షల కుటుంబాలు ఆరోగ్య శ్రీ కింద లబ్ధి పొందాయని, సగటున ఏడాదికి 7.60 కుటుంబాలు లబ్ధి పొందాయన్న మంత్రి, కూటమి హయాంలో జూన్ 06 నుంచి డిసెంబర్ 31 వరకు, కేవలం ఆరు నెలల్లోనే ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 7.61 లక్షల కుటుంబాలు లబ్ధి పొందినట్లు చెప్పారు. హైబ్రిడ్ విధానంలోనూ 3,257 రకాల వైద్య చికిత్సలు పేదలకు అందుతాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం మొదలైన బోధనాసుపత్రులు అసంపూర్తిగా ఉన్నాయి కాబట్టి తరగతుల నిర్వహణ ఇబ్బందికరంగా మారిందని మంత్రి చెప్పారు. చైనాలో కొత్త రకం వైరస్ విజృంభిస్తోందన్న వార్తల గురించి కూడా మాట్లాడిన మంత్రి, అలాంటిది ఏమైనా దేశంలోకి అడుగుపెడితే కేంద్ర వైద్యారోగ్య శాఖ హెచ్చరికలు జారీ చేస్తుందని చెప్పారు.వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవ సిఇఓ డాక్టర్ మంజుల పాల్గొన్నారు.

# పేదలకు మేలు చేసేలా 22ఏ భూములపై నిషేధం ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి..)

లాక్కునేందుకు అక్రమంగా ఆ భూములను 22 ఏ కింద పెట్టారని, వాటన్నింటినీ నిషేధ జాబాతి నుండి తొలగించాలని ప్రజా ప్రతినిధుల నుండి పెద్ద ఎత్తున వినతులు వస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం నాడు జోన్ 2, జోన్ 3కి సంబంధించిన 11 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు మరియు ఆ జిల్లాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి రెవెన్యూ అంశాలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోదియా, సిసిఎల్ఎ జయలక్ష్మీ, అడిషనల్ సిసిఎల్ఎ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 22ఏ అనేది ప్రధాన సమస్యగా మారిందని, గత ప్రభుత్వం 22ఏ ను దుర్వినియోగం చేసిందని అన్నారు. అక్రమంగా కొందరి భూములను 22ఏలో చేర్చారని అన్నారు. వీటన్నింటకీ పరిష్కారంగా 22 ఏ లో ఉన్న భూములపై నిషేధాన్ని త్వరలోనే తొలగిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 ఏ భూములను నిబంధనలకు విరుద్ధంగా నాలుగున్నర లక్షల ఎకరాలను నిషేధం నుండి తప్పించారని, వాటిల్లో ఏడు వేల ఎకరాలను అక్రమంగా రిజిస్టర్ చేశారని చెప్పారు. ఈ రిజిస్ట్రేషన్నింటినీ రద్దు చేస్తామని చెప్పారు. వీటిల్లో అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు కూడా తీసుకుంటామన్నారు. కొందరు ఎమ్మార్వోలు అవినీతికి పాల్పడి దొంగ పాస్ పుస్తకాలు పుట్టించి బ్యాంక్ లోన్ కుంభకోణానికి కారణమయ్యారని, వారిపైన కఠిన మైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈనెల 20 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని చెప్పారు. అప్పటి నుండి 45 రోజుల లోపు ఈ సదస్సుల్లో వచ్చిన గ్రీవెన్స్ ను పరిష్కరిస్తామని చెప్పారు. ఈనెల 20 తేదీ నుండి రీ సర్వేను తిరిగి ప్రారంభిస్తామన చెప్పారు. గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా ఈసారి చాలా పకడ్బందీగా రీ సర్వే నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి మండలంలో గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని రీసర్వే చేస్తామని, ఇందులో అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొంటారని చెప్పారు.

ఎలాంటి హడావిడి లేకుండా ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా రోజుకు 20 ఎకరాలు మాత్రమే ఒక టీమ్ రీ సర్వే చేస్తుందని చెప్పారు. రీ సర్వే జరిపిన గ్రామాల్లో సభలు నిర్వహిస్తే లక్షా 80 వేల ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నంటినీ కూడా పరిష్కరించి వారికి కొత్త పాస్ పుస్తకాలు ఇస్తామని చెప్పారు. మిగిలిన వారికి సంక్రాంతి పండుగ తర్వాత కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పాస్ పుస్తకంపై రాజముద్రతోపాటు క్యూర్ కోడ్ ఉంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

కాగా ప్రాంతీయ సదస్సుకు మంత్రులు కొలుసు పార్థసారధి, గొట్టిపాటి రవి కుమార్ కూడా హాజరయ్యారు. వీరితో తోపాటు హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 22 ఏ జాబితాలో అక్రమంగా ప్రజల భూములను చేర్చారని, వాటిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే ఈనామ్, ఎస్టేట్ బూములను సెటిల్ చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు.

ఫారెస్ట్, రెవెన్యూ భూముల మధ్య స్పష్టమైన సరిహద్దులను నిర్ణయించాలని కోరారు. పట్టణాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న సామన్యులకు వెనువెంటనే రెగ్యలరైజ్ చేయాలని కోరారు. జగన్న కాలనీల్లో అవినీతిని వెలికి తీసి నిజమైన లబ్ధిదారులకు త్వరగా ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని కోరారు.

## బిజెపి జోలికి వస్తే


# వదిలిపెట్టం

(మొదటిపేజీ తరువాయి..)

బీజేపీ కార్యకర్తలు ఆయన బస్సు లు కాల్చాల్సిన అవసరం లేదు. ఏ ఆధారాలతో మాట్లాడతారు? ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి. రౌడీ లు గుండాలు మాట్లాడే భాషలు మాట్లాడితే ఒక ప్రజా నాయకుడిగా అనర్హుడు. కూటమి సమస్య కాదు. ఇది అతని వ్యక్తి గత సమస్యగా ఎమ్మెల్యే అభివర్ణించారు.. జేసీ మాట్లాడుతున్న బాష పూర్తి అభ్యంతరకరం. బిజెపి జోలికి వస్తే వదిలిపెట్టం అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు

# విజయసాయిరెడ్డికి ఈడీ మరోసారి నోటీసులు జారీ

**అమరావతి, మహానాడు:** కాకినాడ సీ పోర్టు లిమిటెడ్, కాకినాడ సెజ్ లోని వాటాలను బలవంతంగా లాగేసుకున్నారని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల ఆరో తేదీన ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది. అయితే ఇప్పటికే ఈడీ ఈ కేసులో నోటీసులు జారీ చేయగా, పలు కారణాలతో విచారణకు రాలేమంటూ విజయసాయిరెడ్డి తెలిపారు.



11
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 04, జనవరి 2025



## “డ్రింకర్ సాయి”తో ప్రేక్షకుల అభిమానం సంపాదించుకున్నధర్మ

ప్రతిభ గల యువ హీరోలను స్టార్స్ ను చేస్తుంటారు తెలుగు ఆడియెన్స్. పర్ ఫార్మెన్స్ తో మెప్పిస్తే చాలు తమ ఆదరణ చూపిస్తారు. ఇలా తన తొలి చిత్రం “డ్రింకర్ సాయి”తో తెలుగు ప్రేక్షకుల అభిమానం సంపాదించుకున్నారు యువ హీరో ధర్మ. ఈ నెల 27న థియేటర్స్ లోకి వచ్చిన “డ్రింకర్ సాయి” సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుని మంచి విజయాన్ని సాధించింది. “డ్రింకర్ సాయి” సినిమాలో హీరో ధర్మ తన డ్యాన్సులు, ఫైట్స్, యాక్టింగ్ తో అందరినీ మెప్పించాడు.

సాయి పాత్రలో ధర్మ చేసిన పర్ ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. టీజింగ్, ఫన్, ఎమోషనల్ సీన్స్ లో మెచ్యూర్డ్ యాక్టింగ్ చేశాడు ధర్మ. మరో ప్రామిసింగ్ యంగ్ హీరో టాలీవుడ్ కు దొరికినట్లే అనే టాక్ “డ్రింకర్ సాయి” రిలీజ్ అయ్యాక ఇండస్ట్రీలో వినిపిస్తోంది. హీరో ధర్మ స్ట్రాంగ్ కెరీర్ కు “డ్రింకర్ సాయి” ఫస్ట్ స్టెప్ అయ్యింది.



## బడా నిర్మాతల ఇన్‌వాల్వ్‌మెంట్

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కనున్న మూవీకి సంబంధించిన అసలు పనులు ఇటీవల స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. మంచి ముహూర్తం కావడంతో ప్రైవేట్ గా గురువారం సినిమా షూటింగ్ ని ప్రారంభించారు. అయితే ఎక్కడా కూడా అఫీషియల్ గా ఈ విషయంలో క్లారిటీ కూడా ఇవ్వలేదు. సుమారు 1000 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని పాన్ వరల్డ్ మూవీగా కె ఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా ప్రియాంక చోప్రాని, విలన్ గా పృథ్వీరాజ్ సుకుమారన్ ని ఫైనల్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే దేనిపైనా రాజమౌళి నుంచి అఫీషియల్ క్లారిటీ రాలేదు. ఇదిలా ఉంటే ఈ సినిమాకి వరల్డ్ వైడ్ గా హైప్ తీసుకురావడానికి రాజమౌళి పక్కా ప్లానింగ్ తో వెళ్తున్నారంట. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ గురించి మరో ఆసక్తికరమైన న్యూస్ బయటకొచ్చింది. ఈ సినిమాకి బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ టి-సిరీస్ ఫైనాన్స్ చేయబోతోందంట. ఇప్పటికే రాజమౌళితో భూషణ్ కుమార్ చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అగ్రిమెంట్ జరగబోతోందనే ప్రచారం నడుస్తోంది. పెద్ద మొత్తంలో టి-సిరీస్ మూవీకి ఫైనాన్స్ చేస్తోందని అనుకుంటున్నారు. అయితే దీనిపై ఎలాంటి అధికారిక క్లారిటీ లేదు. సినిమాకి ఫైనాన్స్ చేస్తున్నందుకు గాను మూవీకి సంబందించిన మ్యూజికల్ రైట్స్ తో పాటు, హిందీ థీయాట్రికల్ రైట్స్ కూడా టి-సిరీస్ కి ఇచ్చే విధంగా ఒప్పందం జరుగుతున్నట్లు ఫిలిం నగర్ సర్కిల్ లో వినిపిస్తోంది. నిజానికి జక్కన్న ఈ సినిమా నిర్మాణంలో భాగం కావడానికి హాలీవుడ్ బిగ్ ప్రొడక్షన్ హౌస్ ని రంగంలోకి దించారనే టాక్ వచ్చింది. నాలుగు సినిమాలతో సర్‌ప్రైజ్ హాలీవుడ్ నిర్మాణ సంస్థ అయితే సినిమాకి ఇంటర్నేషనల్ లెవల్‌లో మార్కెట్ వస్తుందని. భారీ కలెక్షన్స్‌ని అందుకోవడానికి స్కోప్ దొరుకుతుందని అనుకున్నారు.



## అడ్వంచర్ క్యారెక్టర్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్

యాక్షన్-హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చబెల్లంకొండ సాయి శ్రీనివాస్12 35% షూటింగ్ పూర్తి చేసుకుంది. డెబ్యుటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న చబెల్లంకొండ సాయి శ్రీనివాస్12 బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కెరీర్ లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీ. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అతని క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, అతన్ని అడ్వంచర్ అవతార్‌లో ప్రెజెంట్ చేశారు. రెండు కాళ్లను సీటుపై పెట్టుకుని బైక్‌ను నడుపుతూ ధైర్యంగా దూసుకెలుతున్న లుక్ అదిరిపోయింది. బ్యాక్ గ్రౌండ్ మూమెంట్ ఇంటెన్సిటీ పెంచింది. ఒక విశాలమైన లోయ, అతని వెనుక ఒక కొండపై విష్ణువు నామాలు కనిపించడం అద్భుతంగా వుంది. ఈ పవర్ ఫుల్ విజువల్ డేంజర్, అడ్వంచర్, డివైన్ ఎనర్జీని ప్రజెంట్ చేస్తోంది. బెల్లంకొండ అడ్వంచర్ స్టంట్స్ ఇంటెన్స్ యాక్షన్‌లతో కూడిన పాత్రను పోషిస్తున్నందున ప్రేక్షకులు మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ఆశించవచ్చు.

## ‘బార్బరిక్’ టీజర్ లాంచ్

డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న ‘బార్బరిక్’ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను,సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు పెరిగాయి. ఇక తాజాగా ఈ చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు. ‘స్వీయ నాశనానికి మూడు ద్వారాలున్నాయి.. ఇది నువ్వో నేనో చేసే పని కాదు దిమాక్ ఉన్నోడే చేయాలి.. ఒకడు తాచు పాము తోకని తొక్కాడు.. తొక్కిన వాడ్ని పాము కాటేయబోతోంది.. మరి తొక్కించిన వాడి సంగతేంటి?’.. అంటూ అదిరిపోయే డైలాగ్స్‌తో సాగిన ఈ టీజర్‌లో ఎన్నో హైలెట్స్ ఉన్నాయి. టీజర్‌లో సత్యరాజ్, వశిష్ట, సత్యం రాజేష్ ఇలా చాలా పాత్రలకు ఉన్న ఇంపార్టెన్స్‌ను చూపించారు. ఇక టీజర్ చివర్లో వదిలిన షాట్స్, చూపించిన గెటప్స్ నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. టీజర్ రిలీజ్ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. దర్శకుడు మారుతి మాట్లాడుతూ..లి ‘బార్బరిక్ సినిమా కోసం నేనేమీ పని చేయలేదు. ఈ టీంకు సలహాలు, సూచనలు మాత్రమే ఇచ్చాను. ఇది చాలా రిస్కీ జానర్ అని చెప్పాను. మోహన్, రాజేష్ చాలా కాన్ఫిడెన్స్‌తో సినిమాను స్టార్ట్ చేశారు. విజయ్ ఈ సినిమా కోసం చాలా ఖర్చు పెట్టారు. విజయ్ అతి తక్కువ టైంలోనే పెద్ద ప్రొడ్యూసర్ కానున్నారు. విజయ్ తో కలిసి జీతెలుగుతో మరో సినిమాను చేయబోతున్నాను. మోహన్ లోపలకి బార్బరికుడు వెళ్లిపోయాడు. మోహన్‌లో చాలా ఎనర్జీ ఉంది. ఈ మూవీని చాలా చక్కగా తీశారు. రమేష్ రెడ్డి కెమెరా వర్క్ అద్భుతంగా ఉంది. ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ చిత్రానికి మంచి సంగీతాన్ని



ఇచ్చారు. ఈ మూవీ చాలా కొత్తగా ఉంటుంది. మైథలాజికల్ పాయింట్‌లో ఉన్న పాత్ర ప్రజెంట్ జనరేషన్‌కి వస్తే ఎలా ఉంటుందో చూపించారు. ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుంది. సత్య రాజ్ బాహుబలి చేశారు.. బార్బరిక్ కూడా చేశారు. ఆయనకు కథ నచ్చితే వెంటనే ఓకే చెబుతారు. ఆయనతో నేను ప్రతిరోజూ పండగే వంటి మంచి సినిమాను చేశాను. ఈ మూవీని అందరూ ఎంకరేజ్ చేయాలి’ అని అన్నారు.



## ‘సంక్రాంతికి వస్తున్నాం’లో నా డ్రీం రోల్ చేశాను

### - హీరోయిన్ మీనాక్షి చౌదరి

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘సంక్రాంతికి వస్తున్నాం’. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్ గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జనవరి 14న ‘సంక్రాంతికి వస్తున్నాం’ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో ‘సంక్రాంతికి వస్తున్నాం’ విశేషాల్ని పంచుకున్నారు.

**‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాలో పార్ట్ కావడం ఎలా అనిపిస్తోంది ?**

చాలా ఆనందంగా వుంది. చాలా గ్రేట్ ఫుల్ గా వున్నాను. ఫస్ట్ టైం కామెడీ జోనర్ ట్రై చేశాను. ఇందులో కామెడీ స్పేస్ లో కాప్ రోల్ ప్లే చేయడం చాలా ఎక్సయిటింగ్ గా వుంది. నన్ను కాప్ రోల్ చూడటం ఆడియన్స్ కి కూడా ఓ కొత్త ఎక్స్ పీరియన్స్. ఫస్ట్ టైం ఇందులో యాక్షన్ సీక్వెన్స్ లు చేశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**సంక్రాంతి రావడం ఎలా అనిపిస్తోంది ?**

లాస్ట్ ఇయర్ సంక్రాంతికి గుంటూరు కారం రిలీజ్ అయ్యింది. ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది. ఈ జర్నీ ఒక డ్రీమ్ లా వుంది. నన్ను బిలీవ్ చేసిన ఇంత మంచి అవకాశాల్ని ఇచ్చిన దర్శక నిర్మాతలు ధన్యవాదాలు. నన్ను నేను నిరూపించుకునే మంచి కథలు, పాత్రలు రావడం చాలా సంతోషంగా వుంది.

**ఇందులో కాప్ రోల్ కోసం ఏదైనా రిఫరెన్స్ తీసుకున్నారా ?**

కాప్ రోల్ చేయాలనేది నా డ్రీం. లక్కీ నా కెరీర్ బిగినింగ్ లోనే రావడం సంతోషంగా వుంది. రిఫరెన్స్ ఏమీ తీసుకోలేదు. మా డాడీ ఆర్మీ ఆఫీసర్. ఆఫీసర్ బాడీ లాంగ్వేజ్ పై ఐడియా వుంది. నేను కూడా కొంత హోం వర్క్ చేశాను.

**వెంకటేష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

వెంకటేష్‌తో వర్క్ చేయడం సూపర్ ఎక్స్ పీరియన్స్. ఆయన వండర్ ఫుల్ హ్యూమన్. ఆయనలో ఎప్పుడూ ఒక ఆనందం కనిపిస్తుంటుంది. ఆయన కామెడీ టైమింగ్ అద్భుతం. అనిల్, వెంకీ గారిది సూపర్ హిట్ కాంబినేషన్. సెట్ లో కూడా ఒక మంచి రేపో వుండేది. సీన్స్ అన్నీ ఫ్లోలో అద్భుతంగా జరిగాయి. వెంకటేష్ గారు చాలా ఫిట్ అండ్ ఎనర్జిటిక్ గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్.

**ఐశ్వర్య రాజేష్‌తో కలసి స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి ?**

ఐశ్వర్య రాజేష్ ఎస్టాబ్లెస్ యాక్టర్. ఐశ్వర్య నటించిన చాలా సినిమాలు చూశాను. ఒక ఫ్యాన్ మూమెంట్ లా అనిపించింది, తను చాలా పాజిటివ్ గా వుంటారు. తనతో కలసి పని చేయడం హ్యాపీగా అనిపించింది. తన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

**ఈ సినిమా పాటలు బిగ్ హిట్ అయ్యాయి.. బీమ్స్ మ్యూజిక్ గురించి?**

-నేను యాక్ట్ చేసిన సినిమాలో అన్ని పాటలు సూపర్ హిట్ కావడం ఇదే తొలిసారి. గోదారి గట్టు సాంగ్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. తర్వాత నా పేరు ‘మీను’ మీద వచ్చిన పాటకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బీమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మ్యూజిక్ ఎలా అయితే బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందో సినిమా కూడా అలానే బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని ఆశిస్తున్నాను.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144